సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
ఆదివారం | 04 ఫిబ్రవరి 2024 | పేజీలు 8



### జిల్లాలోని ప్రభుత్వ
# ఉద్యోగుల సమాచారాన్ని సేకరించండి
**జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం నందు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ.యన్. రాజశేఖర్ లతో కలసి 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలలో వివిధ విభాగాలలో విధులు నిర్వహించుటకు సిబ్బంది వివరాలకు సంబంధించి అన్ని శాఖల జిల్లా ఆదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7 కల్లా ప్రతి శాఖలో సి ఎఫ్ యం ఎస్ ద్వారా జీతాలు పొందే ప్రతి ఉద్యోగి పూర్తి డేటాను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు.

మిగతా 2

### హిందూ సనాతన ధర్మపరిరక్షణలో.
# టీటీడీ ముందంజ



వివరాలు 8లో

# పోలీసులే గంజాయిని అమ్మడం దారుణం
- ఏపీలో హత్యలు జరిగితే చూసి చూడనట్లు పోంది
- అని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందిది...
- టిడిపి నేతలు ఆగ్రహం

వివరాలు 2లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

### చిత్తూరు వైపు....
# జనసేన చూపు






**బరిలో దిగేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు నేతలు.**

**..టిడిపి నుంచి మరో ఇద్దరు ఆశావహులు.**

**చిత్ర, విచిత్రాలుగా చిత్తూరు రాజకీయం**

**తిరుపతి, (మేజర్ న్యూస్ బ్యూరో)**

ఉమ్మడి చిత్తూరు జిల్లా లో తిరుపతి, చిత్తూరు, మదనపల్లె నియోజకవర్గాల నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చాటుకోవాలన్న తలంపుతో జనసేన పార్టీ ఉంది. తిరుపతి జిల్లా, తిరుపతి పార్లమెంటు కేంద్రమైన తిరుపతి అసెంబ్లీపై ప్రధానంగా ఆపార్టీ నేతలు గురి పెట్టారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధానంగా 3 స్థానాలు జనసేనకు కేటాయించాలని టిడిపిని కోరినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు అసెంబ్లీలపై గట్టిగా దృష్టిపెట్టారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కూడా జనసేన ,టీడీపీలకు సామాజిక అంశాలే కాకుండా బీసీ ఓటర్లు కలిసి వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. జిల్లాలో మూడు సీట్లు కేటాయిస్తే రెండు చోట్ల పొత్తులో జనసేనకు కేటాయిం పచేసుకునేందుకు గట్టిగా పట్టుపట్టి అవకాశాలు కనిపిస్తున్నాయి .దీంతో చిత్తూరు, తిరుపతి నుంచి టిడిపి పోటీ చేస్తుందా !జనసేనకు కేటాయిస్తుందా !అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జిల్లాలో ప్రధానమైన అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటైన తిరుపతి అసెంబ్లీ నుండి టిడిపి -జనసేన పొత్తులో పోటీ చేసేందుకు ఇద్దరు నాయకులు సిద్ధమవుతున్నారు. వీరిలో ఎవరికి టికెట్ కేటాయించినా బరిలో దిగేందుకు అవసరమైన కార్యాచరణలో ఎవరికి వారు ఉన్నారు. అయితే అటు పవన్, ఇటు చిరంజీవికి అత్యంత సన్నిహితంగా, కుటుంబం తో కలసి మెలసి ఉంటున్న ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తిరుపతి నుంచి పోటీకి సిద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు

వివరాలు 2లో

# మెరుగైన ఆధునిక వైద్య సేవలు
**అందించేలా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలి...**

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ షా**



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ లక్ష్మీ షా

**తిరుపతి, (మేజర్ న్యూస్ బ్యూరో)**

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులలో ఆధునిక సదుపాయాలు కల్పించి, వైద్య సిబ్బంది నియామకం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర కార్యక్రమాలు అమ లు చేస్తోందని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వారి సేవలు ప్రజలకు ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ షా అన్నారు .శనివారం మధ్యాహ్నం స్థానిక రుయా ఆస్పత్రి నందు ఏర్పాటు చేసిన వైద్య శాఖ సమీక్ష సమావేశంలో వివిధ ఆసుపత్రుల హెచ్ ఓడి లు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొనగా జిల్లా కలెక్టర్ సంబంధిత విభాగాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు .కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం, కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక సదుపాయాలు కల్పించి, వైద్య సిబ్బంది నియా మకం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించేలా ఉండాలని సూచించారు

మిగతా 2

### నిరుద్యోగుల జీవితాలతో
# చెలగాటం ఆడొద్దు జగన్ రెడ్డి...
**మోసపూరిత డీఎస్సీ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా తెలుగు యువత నిరసన**



పత్రాలను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

**తిరుపతి మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల పేరిట చెలగాటం ఆడొద్దు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు చెప్పారు. ఇటీవల డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లడాన్ని నిరసిస్తూ శనివారం ఆర్డీవో కార్యాలయం ముందు తెలుగు యువత టీఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగులను మభ్య పెట్టేందుకే జగన్ రెడ్డి తూతూ మంత్రంగా డీఎస్సీని విడుదల చేశారని ఎద్దేవ చేశారు.

మిగతా 2

మొదటిపేజీతరువాయి....

## జిల్లా లోని ప్రభుత్వ ఉద్యోగుల సమాచారాన్ని సేకరించండి

జిల్లా ఖజానా కార్యాలయం నుండి ప్రతి కార్యాలయానికి 34 అంశాలతో కూడిన ప్రొఫార్మాలో హెచ్ ఓ డి మొదలుకొని క్రింది స్థాయి సిబ్బంది వరకు ఉన్న ప్రతి ఉద్యోగి వివరాలను అందులో అప్లోడ్ చేయాలన్నారు. ఉద్యోగుల సొంత జిల్లా, నియోజ క వర్గం,మండల వివరాలను,ఉద్యోగులు సి ఎఫ్ యం ఎస్ నెంబర్, పే స్కేల్, బేసిక్ గతంలో ఎన్నికల్లో విధులు నిర్వహించి ఉంటే ఆ వివరాలను తప్పకుండా నమోదు చేయాలని,ముందుగా ప్రభుత్వ ఉద్యోగస్తులు వివరాలు చివరిలో సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా జీతాలు పొందని వారి వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. సోమవారం నుండి శాఖల వారీగా జాబితాను జిల్లా కలెక్టరేట్ లోని ఎన్నికల విభాగంలో అప్లోడ్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్, డి ఆర్ డి ఏ, డ్వామా పీడీలు పద్మనాభం, తులసి, గంగాభవాని, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిని డాక్టర్ రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అరుణ, డిపిఓ లక్ష్మి, జిల్లా వ్యవసాయ,పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, డాక్టర్ ప్రభాకర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష, చిన్నారెడ్డి,మూర్తి, జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మజ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ సీఎం గా జగనన్నే లక్ష్యం

**తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం పోస్టర్ ఆవిష్కరణ**



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** మళ్లీ సీఎం గా జగనన్నే లక్ష్యంగా ఐటి విభాగం పనిచేయాలని తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తుమ్మలగుంటలో వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం పోస్టర్ ను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. పార్టీకి వెన్నుముక లాంటి వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం ఆర్మీ పార్టీ విజయానికి నిరంతరంగా కృషి చేయాలని మోహిత్ రెడ్డి కోరారు. మీకు ఏ అవసరం వున్నా.. నన్ను మీరు అడగవచ్చుని, మీకు ఏ సమస్య వున్నా, నేను మీకు వున్నాను.. అని భరోసా ఇచ్చారు. అనంతరం అరగంట పాటు భవిష్యత్తు కార్యచరణ గురించి ఐటి విభాగ కమిటీ సభ్యులతో చర్చించారు. కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లా ఐటి విభాగ సభ్యులను ఆత్మీయంగా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఐటి విభాగ ప్రెసిడెంట్ రాచపల్లి మదన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దూది సుధీర్ (చింటు), సెక్రటరీ రెడ్డిచెర్ల నరేష్ బాబు, మరియు బెంగుళూరు ఐటి విభాగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సత్కారం.

**రామచంద్రపురం,మేజర్ న్యూస్..** మండల తహసిల్దార్ జి చిన్న వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లా నంద్యాల మండలానికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలోనే శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవంణ లో తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఘనంగా దుస్సాలవాలతో సన్మానించి సత్కరించారు.



**అనుపల్లి పంచాయతీ లో**

# రెండవ రోజు పర్యటించిన"పులివర్తి వినీల్ విశేష స్పందన



**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :**మండలంలోని అనుపల్లి పంచాయతీ లో మాజీ ఎంపిపి బిందుమాధవి ఆధ్వర్యంలో శనివారం రెండువ రోజు మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని , బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది ముందుగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ కు టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు పంచాయతీ లో అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్ కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి సాధారంగా ఆహ్వానం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు అనంతరం వినీల్ ప్రతి గడప కెళ్ళి పలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ముందుగా ప్రజా సమస్యా సేకరిస్తూ. భరోసా కల్పించి... ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెడి జగన్, సోమశేఖర్ శెట్టి, రూప చంద్ర రాయల్, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, రమణారెడ్డి, చిట్టిబాబు రెడ్డి, సోమశేఖర్ రాయల్, జవాదు ప్రకాష్ యాదవ్, మునిరత్నం నాయుడు, కానాల ప్రసాద్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, బండి కేశవరెడ్డి, టిడిపినాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొ న్నారు.

**రామచంద్రపురంలో**

## జనసేన పార్టీలో చేరిక

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మండలంలోని సికేపల్లి పంచాయతీకి సంబంధించిన చట్టత్తూరు గ్రామ ంలో పలువురు జనసేన పార్టీలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంజీవి హరి రాయల్ ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ సమక్షంలో శనివారం చేరారు. ఈ క్రమంలోనే రాయల చెరువు కట్టపై నుంచి చిట్టత్తూరు గ్రామానికి బైక్ ర్యాలీగా వెళ్లి జనసేనలోకి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని , యువత నాయకులు పురుషోత్తం మురళి రెడ్డి, కిషోర్ రాయల్, యువ రాజ్ ,గుర్రప్ప, రఘు తదితరులు పాల్గొన్నారు.





## మహిళల ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సింహ యాజి స్వామి

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** శ్రీ మంత్ర రాజ పీఠాధిపతి "సింహ యాజి స్వామి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా.శ్రీహరి రావు చె న్నా ంఢ్డి కాలనీలో నవభారత్ సేవా సమాజ్ సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న మహిళల స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ఆయన సందర్శించారు.డా. శ్రీహరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందన్నా రు .నవ భారత సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి రహ మ తుల్లా షరీఫ్, సంస్థ సిబ్బంది లావణ్య, సుమలత, పద్మ ,కలివాణిపద్మావతి,శిక్షణపొందినవిద్యార్థులుపాల్గొ న్నా రు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు జగన్ రెడ్డి...

ప్రతి ఏటా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని జగన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. పది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న లేపద్యంలో కేవలం 6100 ఉపాధ్యాయ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. ఓట్ల కోసమే డీఎస్సీ నోటిఫికేషన్ ఒక డ్రామా అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో నిరుద్యోగులే జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం శాఖకు కేటాయించిన వ్యక్తికి విద్యాశాఖ మంత్రిగా కేటాయించడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. ఐదేళ్లుగా తాడేపల్లి పాలిష్లో నిద్రపోతున్న జగన్ రెడ్డి ఎన్నికల సమీపించడంతో డీఎస్సీ గుర్తుకొచ్చిందా అనిప్రశ్నించారు. మోసపూరిత డిఎస్సీ ఐదు సంవత్సరాల నుండి త్వరలో త్వరలో అంటూ డీఎస్సీ అభ్యర్థుల గొంతు కోసిన జగన్ సర్కార్ కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. రాష్ట్రంలో వందలాది మంది నిరుద్యోగుల చావుకు కారణం జగన్ రెడ్డి ప్రభుత్వమేనని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి అధికారంలోకి రావడానికి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటిస్తానని నమ్మబలికించి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చే ఐదేళ్ల అవుతున్న ఇంతవరకు ఒక్క పోస్ట్ భర్తీ చేయకపోవడం దారుణం అన్నారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల నోటిఫికేషన్ రాకపోవడంతో వయసు మీరడంతో చాలావరకు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వీటి అన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కొంతమంది నిరుద్యోగ యువకులు, గంజాయి దక్కు బానిసలై జీవితాలను సర్వనాశనం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అనంతరం తిరుపతి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రెడ్డి ప్రభుత్వంలో అదిగో ఇదిగోనంటూ డీఎస్సీ ప్రకటన పేరుతో కాలయాపన చేశారని దీంతో ఎంతోమంది వయస్సు మీరడముతో నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడడం దారుణం అన్నారు. ఆ చావులకు జగన్ రెడ్డినే బాధ్యత వహించాలన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9771 ప్రైమరీ స్కూల్స్ లను విలీనం చేశారని విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ ఓటర్లను ఆకర్షించేందుకు మెగా డీఎస్సీ పేరుతో మోసం చేస్తున్నారని దీన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు గమనించి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కలిసి పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు భరోసా ఉండదని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మధు, తోట వాసు తెలుగు యువత తిరుపతి నగర అధ్యక్షులు కరణం సందీప్ టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, శ్రీరామ్ బాబి గోపి దిలీప్ రాయల్ లోకేష్ రాయల్ జెడి ప్రసాద్ గాలి పవన్ తిరుమల యువత అధ్యక్షులు రాఘవ సంతోష్ నవీన్ లీల హరి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## మెరుగైన ఆధునిక వైద్యసేవలు

. వైద్యం కొరకు వచ్చే పేద ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు వారి సంతృప్తి మేరకు అందించాలి అని సూచించారు. టెంపుల్ సిటీ అయిన తిరుపతి జిల్లాలో ఆసుపత్రులకు వైద్యం కొరకు వచ్చే రోగులకు మంచి వాతావరణం, ట్రీట్మెంట్ ఉండేలా ఆసుపత్రులు ఉండాలి అని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు పేద ప్రజలకు ఒక గొప్ప వరం అని సర్జరీలు, చికిత్సలు అవసరమైన పేద ప్రజలకు వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనితీరు ఉండాలని కోరారు. సమావేశానికి ముందు ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ, క్యాజువాల్టీ, ఐసియూ, స్పెషాలిటీ వార్డులు, వివిధ విభాగాలను, వాటిలో టాయిలెట్స్ శుభ్రతను పరిశీలించి శానిటేషన్ మెరుగుపడాలి అని సూచించారు. రుయా ఆస్పత్రిలోని ప్రభుత్వ సీ.టీ స్కాన్ విభాగాన్ని పరిశీలించారు. రోజుకు సరాసరి స్కానింగ్ కు వస్తున్న వివరాలు పరిశీలించారు. నవజాత శిశువుల విభాగం అక్కడ అందుతున్న సేవలు పరిశీలించారు. రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ కలెక్టర్ కు వివరిస్తూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసవాలు నెలకు సుమారు వెయ్యి జరుగుతున్నాయని ఇది రాష్ట్రంలోనే అత్యధిక ప్రసవాలు జరిగే ఆసుపత్రుల్లో రెండవది అని అన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ మరియు టీబీసీడి యూనిట్ నిర్మాణం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, ఎమర్జెన్సీ విభాగాలు 24..7 అందుబాటులో ఉంటుందని తెలి పారు. డిఎంహెచ్ఓ శ్రీహరి, రూయ ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, స్విమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ పార్థసారథి, స్విమ్స్ సూపరింటెండెంట్ రామ్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి ఈ ఎస్ ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి తేజేశ్వరి పాల్గొన్నారు.

## చిత్తూరు నుంచి ముగ్గురు నేతలు

.దీంతో ఈయన పేరు బాగా వినిపిస్తోంది .ఈయనతో పాటు యువ నేత జనసేన పార్టీ నుండి పోటీ చేసేందుకు కార్యాచరణలో ఉన్నారు. ఆయన ఇప్పటికె చిత్తూరు జిల్లా అంతటా పర్యటిస్తూ... పలు కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు . టిడిపి -జనసేన పొత్తులో తిరుపతి జనసేనకు కేటాయిస్తే వీరిలో ఒకరు అభ్యర్థిగా పోటీచేందుకు అవకాశం ఉంది .పార్టీల పరంగాను ,వీరి పరంగాను కూడా సామాజిక అంశాలు కలిసి వచ్చే అవకాశం ఉండడంతో తిరుపతి పై జనసేన ప్రత్యేక గురి పెట్టింది.దీంతో పాటు బలిజ, కాపు, వెలమ, కమ్మ, సామాజిక వర్గం ఎక్కువగా వున్న చిత్తూరు నుంచి జనసేన తరపున మాజీ ఎం ఎల్ ఏ మనోహర్, మరో సీనియర్ నేత దొరబాబు సైతం ఇలాంటి అంచనాలే ఉండడంతో అక్కడ కూడా జనసేన పోటీ చేయాలన్న తలంపుతో నేతలు న్నారు.అయితే మూడు చోట్ల టిక్కెట్ కేటాయించే అవకాశాలు తక్కువగా కనిపించను ఒడ డంతో జనసేన నాయకులు తిరుపతి, చిత్తూరు పై గట్టిగా పట్టుబడ తారా !లేక తిరుపతి పైనే దృష్టి పెడతారా! అన్న అంశంగా చర్చనీయాంశంగా మారింది. కాకపోతే ఇప్పటివరకు ఉన్న పరిస్థితుల దృష్ట్యా చూస్తే తిరుపతి పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.

**టిడిపి నుంచి ఆశిస్తున్న ముగ్గురు ...**

తిరుపతి, చిత్తూరు అసెంబ్లీ టికెట్ కోసం జనసేన గట్టిగా గురిపెట్టిన నేపథ్యంలో అక్కడి నుండి టిడిపి పార్టీ టికెట్ కోసం ఇద్దరు సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు టికెట్ రేసులో ఉన్నారు. ఈయనతో పాటు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నేత ఒకరు తీవ్ర ప్రయత్నంలో ఉన్నారు. దీంతో రేసులో ముగ్గురు టిడిపి నేతలు ఉండగా చిత్తూరు నియోజకవర్గం పొత్తులో తమకు కేటాయింప చేసుకోవాలన్న గట్టి తలంపుతో జనసేన ఉండడంతో తిరుపతి అసెంబ్లీ రాజకీయం రసకందాయకంగా మారింది.

## పోలీసులే గంజాయిని అమ్మడం దారుణం

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో పోలీసులే గంజాయి అమ్ముతూ పట్టు పడడం దారుణమని అంతేకాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా హత్యలు జరిగితే చూసిచూన్నట్లు పోండి అని పోలీసులు చెప్పడం ఏమిటని టిడిపి నేత లు నరసింహ యాదవ్ ఆనంద యాదవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడారు. ఏపీని గంజాయి రాష్ట్రంగా జగన్ వారి మంత్రులు మారుస్తున్నారని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో ప్రధానంగా తిరుపతిలో ఎక్కువగా హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జగన్ కి వారి మంత్రులకి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో ఎక్కడో ఒక దగ్గర పోలీసులు గంజాయిని పట్టుకుంటున్నారని చెప్పారు. అంతేకాకుండా బ్రాందీ గంజాయి ని అమ్ముతున్న విక్రయిస్తున్న వారు ఎక్కువ మంది వైసీపీ నేతలు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మహిళ నేత కుమారమ్మ ఊక విజయకుమార్ చేజర్ల మనోహరాచరి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే టికెట్ సాధించా-డిప్యూటీ సీఎం



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :**గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలసహకారంతో తిరిగి వైసిపి పార్టీ ఇన్చార్జిగా సాధించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి తిరిగి మూడవసారి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా ప్రకటించడం ఆరు మండలాల ప్రజల సహకారంతోనే జరిగిందని అన్నారు. ఆరు మండలాలలోని నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సహాయ సహకారాలతో మంత్రిగా, శాసన సభ్యునిగా కొన సాగడం తనకు ఆనందంగా ఉందన్నారు. నియోజ కవర్గంలో వర్గాలు, వైశ్యామ్యాలు లేవని కొంత మంది అపోహలు సృష్టిస్తున్నారని ఆయన వివరించారు. తనది అందరిని కలుపుకుని పోయే గుణం అని ఆయన అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ఓ డించడానికి అన్ని పార్టీలు ఏకమైనప్పటికీ జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లోకి వెళుతున్నారని, అటువంటి సిద్ధం కార్యక్ర మానికి ప్రజలు మద్దతు ఇచ్చి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. తె లుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఏమి చేయలేకుండా పోవడంతో పొత్తులు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగుతు న్నారని ఆయన ఎద్దేవా చేశారు. నారాయణస్వామికి తిరిగి వైసిపి అభ్యర్థిగా ప్రకటించడంతో మండలంలోని నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికా రు. కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, ఎంపీపీ నాగరాణి,మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, గృహ సారధుల మండల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, మాంబేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు బండి రోషి రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్వేటినగరం చెందిన గోపి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీని వీడి... టిడిపిలో చేరి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:**అధికార వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో శాంతిపురం మండలం మఠం పంచాయతీ వైసిపి సర్పంచ్ మురళి, ఎంపీటీసీ చంద్ర తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ భవన్ లో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్పంచ్ మురళి ఎంపిటిసి చంద్ర చేరారు. పార్టీలో చేరిన ఇరువురిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వైసిపి పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశామని, ఆ పార్టీలో గుర్తింపు లేదన్నారు. వైసిపి ప్రభుత్వం పంచాయితీ నిధులను సక్రమంగా ఇవ్వకపోవడంతో గ్రామాలను అభివృద్ధి చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం తో పాటు కుప్పం అభివృద్ధి చెందాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ లో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శాంతి పురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్ :**క్రీడలతో మానసిక ఉల్లాసం ఆరోగ్యం నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మోడ్రన్ కాలనీ క్రీడా మైదానంలో టిడిపి నేతల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం పాల్గొని వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత క్రీడా మైదానాలకు దూరంగా ఉంటూ చరవాణిలో క్రీడలు ఆడుతున్నారని అలా కాకుండా క్రీడా మైదానంలో క్రీడలు ఆడాలని కోరారు. క్రీడలు ఆడటం వల్ల ప్రతి క్రీడాకారులలోను నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యంగా, క్రమశిక్షణతో ఉంటారన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఎన్టీఆర్ క్రీడా మైదానాన్ని ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహిస్తే నేడు ఆ క్రీడ మైదానాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ క్రీడ మైదానానికి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ క్రీడాకారులతో కాసేపు వాలీబాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త డాక్టర్ నరేష్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, డాక్టర్ వెంకటేష్, గోపినాథ్, వార్డ్ కౌన్సిలర్ సోమశేఖర్, యూనిట్ ఇంచార్జ నబి, మైనార్టీ నేత జాకీర్, టిడిపి నేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌లో శ్రీ స్వామి వివేకానంద
# 161 వ జయంతి ఉత్సవాలు



వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**తిరుపతి రేణిగుంట రైల్వే క్యారేజీ రిపేర్ షాప్ లోని బృందావనం పార్కులో శ్రీ స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో సత్కరించి స్వామి వారి విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం స్వామి వివేకానంద కమిటీ సభ్యులు డి. నాగరాజు, విజయ శేఖర్ రెడ్డి,సీనప్ప, సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ ఎ.దేవ సహాయం మాట్లాడుతూ లెండి, మేల్కోండి అనే నినాదంతో స్వామి వివేకానందుడు భారతదేశ ఖ్యాతిని ప్రపంచం మొత్తం చాటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ముఖ్య నాయకులు మునయ్య, సురేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గణేష్ రెడ్డి తదితర నాయకులు స్వామి వివేకానందుని చరిత్రను తెలియజేస్తూ ముఖ్యంగా యువతి, యువకులు వారి మార్గాన్ని అనుసరించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, అసోసియేషన్ నాయకులు, పాల్గొన్నారు.

## ఈస్ట్ ఎస్ఐగా ఎన్ శ్రీకాంత్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**తిరుపతి ఈస్ట్ పో లీస్ స్టేషన్ ఎస్ఐగా ఎన్ శ్రీకాంత్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎస్సై బదిలీలలో భాగంగా సత్యవేడు నుంచి బదిలీపై ఈస్ట్ ఎస్సైగా వచ్చారు. శ్రీకాంత్ రెడ్డి కడప జిల్లా వీరప్పనాయన పల్లి మండలానికి చెందిన రైతు కుటుంబంలో జన్మించిన వ్యక్తి. 2006 డీఎస్సీలో ఉత్తీర్ణుడై ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా వి ధులు నిర్వహిస్తూ 2012లో జరిగిన ఎస్ఐ సెల క్షన్స్‌లో ఎంపికై ఎస్ఐ అయ్యారు. ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని సాధారణ బదిలీల్లో భాగంగా ఈస్ట్ ఎస్సైగా వచ్చారు.

## ఆరోగ్యశ్రీపై అవగాహన..

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మునిసిపాలిటీ 9వ వార్డు మోడల్ కాలనీ సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షల వరకు ఉచిత వైద్యం చేసుకోవచ్చని వైస్ చైర్మన్ హఫీజ్ తెలియజేశారు. అలాగే అతని చేతులు మీదుగా ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లోఏ ఎన్ ఎం నర్సులు ,ఆషావర్కర్లు,, ఇంజినీర్ అసిస్టెంట్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించరాదు

## మస్టర్ అటెండెన్స్ పరిశీలించిన కమిషనర్ అతిథి సింగ్



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ అతిథి సింగ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**నగరంలో పారిశుద్ధ్యం నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిం చరాదని నగరపాలక సంస్థ కమిషన ర్ అదితి సింగ్ అన్నారు. నగర పరిధిలోని 9, 33 వార్డుల్లో శనివారం ఉదయం మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ కార్మికుల అటెండెన్స్ వివరాలు హాజరు పట్టికలను కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ బండ్ల వీధి ప్రాంతాలలో చెత్త సేకరించే ప్రదేశాలను ఓపెన్ కాలువలను పరిశీలించి ఆయా ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. అలాగే గ్రూపు థీయేటర్, బస్టాండ్ ఏరియాల్లో ప్రవహిస్తూన్న పెద్ద కాలువలను శుభ్రపర్చేందుకు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పారిశుధ్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద పింక్ టాయిలెట్స్ ను పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అక్కారంల్లె వద్దనున్న చెత్త సేకరణ శుద్ధి చేయు ప్లాంట్ ను పరిశీలించి పూర్తి స్థాయిలో తడి, పొడి చెత్తలను వేరు చేసి తూకివాకం ప్లాంట్ కి తరలించాలన్నారు. ఈ సందర్భంగా వినాయక సాగర్ లోని వాకర్స్ సభ్యులకు టాయిలెట్స్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని వాకర్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ వెంటనే టాయిలెట్స్ త్రాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతూ తిరుపతి నగరంలో పారిశుధ్య నిర్వహణ చక్కగా వుండాలని, అందుకు అవసరమైన వాహనాలు, సదుపాయాలు కల్పిస్తామని, ఎక్కడగాని నిర్లక్ష్యం వహించరాదని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి ఉన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ యువత

**కుప్పం, మేజర్‌న్యూస్**

మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ కనుమపచ్చర్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి యువత శనివారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి నుం డి టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్సీ కంచర్ల పార్టీ కండువా కప్పి ఆ హ్వానించారు. రానున్న ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబుకు లక్ష మె జార్టీ లక్షంగా తాము అంతా కలిసి కట్టుగా పని చేస్తామని వైసిపి నుండి టిడిపిలో చేరిన అజిత్ రాజాలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ చెక్కు నత్తం మణి, సతీష్, రమేష్, రాము, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
'ఇ' ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు ... 117 ... / టీ.డి.2023 - 24, తే. 03-02-2024

చిత్తూరు (ర.భ) డివిజన్ పరిధిలోని (21) పనికి గాను సుమారు రూ. 99.19 లక్షల/- అంచనాలతో 2023 సంవత్సరమునకు గాను 'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్ లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు దాఖలు తుది టెండర్లకు తేదీలు . 05.02.2024 మధ్యాహ్నం 3.00గం.ల నుండి 12.02.2024 గం.3.30ని. వరకు దాఖలు చేయవచ్చును. తదుపరి వివరములకు ఈ కార్యాలయము పని వేళలయందు పొందవచ్చును. మార్పులు, చేర్పులు, మరియు రద్దు చేయు అధికారము కార్యనిర్వాహక ఇంజనీరు వారికి కలదు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(ర.భ.) విభాగము చిత్తూరు.

సూర్య

ఆదివారం
04 ఫిబ్రవరి 2024

మాకుటుంబ సభ్యులకు

# కాణిపాకం గ్రామ పంచాయతీలో ఓటర్లు నమోదు అయింది

- మా నివాసానికి డోర్ నెంబరు లేనందున పక్క డోర్ నెంబరు తాత్కాలికంగావేసి ఓటు హక్కు కల్పించే అధికారం ఎన్నికల సంఘానికి ఉంది...- కాణిపాకం ఈవో క్వార్టర్స్‌కు డోర్ నెంబరు లేనిది వాస్తవం...- కాణిపాకం ఆలయ ఈవో ఎ. వెంకటేశు



ఐరాల, మేజర్ న్యూస్:తాము కుటుంబ సభ్యులతో పాటు ఉద్యోగ రీత్యా 20 22న వంబరు 22 నుంచి కాణిపాకం ఆలయ ఈవో క్వార్టర్స్ నందు నివాసం ఉన్నందున కాణిపాకం గ్రామ పంచా యితీ పరిధిలోని ఒక్క చోట మాత్రమే ఓ టర్ జాబితాలో నమోదు అయిందని మా నివాసానికి డోర్ నెంబరు లేనందున ఓటర్ నమోదు చేసే వారు తాత్కాలికంగా పక్కనున్న డోర్ నెంబరు నమోదు చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఉం దని కాణిపాకం ఆలయ ఈవో ఎ.వెంక టేశు స్పష్టం చేశారు. ఐరాల మండల జనసేనపార్టీ నాయకులు ఆర్ రాజకుమార్ శుక్రవారం కాణిపాకం ఆలయ ఈ వో, ఆయన కుటుంబ సభ్యులు తప్పుడు డోర్ నెంబరులో ఓటరు నమోదు చేసు కున్నారు విచారణ జరపాలని ఆరోపిస్తూ సోసియల్ మిడియ ద్వారా డిమాండ్ చేశారు. ఈ ఆరోపణను ఆలయ ఈవో వె ంకటేశు స్పీనం దించి ఒకప్రకటన విడు దలచేశారు. 2022 నవంబరు 22 తేది నుంచి కాణిపాకం ఆలయ ఈవోగా పద వి భాధ్యతలు స్వీకరించిన పటినుంచి ఈ వో క్వార్టర్స్‌లో కుటుంబ సమేతంగా నివాసం ఉన్నాము అని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఆరు నెలలు కాలం పాటు ఎక్కడ వంట చేసుకొని,ఎక్కడ నిద్ర పోతారో అప్రదేశంలో ఆ వ్యక్తులకు అప్రదేశంలో ఓటు హక్కు కల్పించే అధికారం ఎన్నికల సంఘానికి ఉందన్నారు. కాణిపాకం గ్రామ పంచాయితీ లో తప్ప మరో ప్రదేశంలో ఓటర్ జాబితలోనమోదు చేసుకోలేదన్నారు. ప్రస్తుతం తాము నివాసం ఉన్న ఈవో క్వార్టర్స్ కు డోర్ నెంబరు లేనిది వాస్తవం అన్నారు. అయితే మా ఓటర్ నమోదు ధరఖస్తూలో మాచిరునామాలో ఏక్కడ కానీ డోర్ నెంబరు నమోదు చేయలేదని తెలిపారు. దేవస్థానం భవనాలుతోపాటు తాము నివాసం ఉన్న ఈవో క్వార్టర్స్ కూడా ప్రతి సంవత్సరం కాణిపాకం గ్రామ పంచాయితీకి పన్ను చెలిస్తున్నా మన్నారు. డోర్ నెంబర్లు వేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయితీ వారి బాధ్యతని అన్నారు. డోర్ నెంబరు లేనందుకు తాను భాధ్యుడిని కాదని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిబంధనలు మేరకు భారత రాజ్యాంగం ప్రకారం తనకు తన కుటుంబ సభ్యులకు కాణిపాకం గ్రామ పం చాయితీలో ఓటర్లుగా నమోదు చేసుకో వ దానికి అర్హత మాకు ఉందన్నారు. ఈఆరోపణపై ఏవిచారణ కైనా సంసిద్ధంగా ఉన్నానని ప్రకటన ద్వారా ఆలయ ఈవో ఎ వెంకటేశు ధీమా వ్యక్తం చేశారు.

## టీడీపీ మాజీ సర్పంచ్ జయరామ్ మృతికి సంతాపం



సంతాపం తెలుపుతున్న టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**చిత్తూరు మండలం పెద్దిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ జయరామ్ మృతికి చిత్తూరు టీడీపీ నాయకులు శనివారం వారి స్వగ్రామానికి చేరుకొని నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుండి పార్టీ కొరకు సేవలు చేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ దొం బాబు, చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పా ర్టీ అభ్యర్థులు కటారి హేమలత, గురజాల జగన్ మో హన్, కాజురు బాలాజీ, సీఆర్ రాజన్, తెలు గుదే శం పార్టీ నాయకులు జయ చంద్ర నాయు డు, మోహన్ రాజ్, వెంకటేష్ యాదవ్, రాజశే ఖర్, రఘు, రాజేంద్ర, కాశి, రామ్మూర్తి, పురుషో త్తం, కాటమ రాజు, నాగరాజు, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

## దిగ్విజయంగా ముగిసిన శారీ పెయింటింగ్ పై శిక్షణ

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహి ళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్ర అ సోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. డి.ఉమాదేవి ఆధ్వర్యంలో వారం రోజులు శారీ పెయింటింగ్ పై శిక్షణ కార్యక్రమం 2024 జనవరి 29వ తేదీన ప్రారంభమై ఫిబ్రవరి 3 వ తేదీ వరకు ఎస్వీ నగర్ ,పెరుమాలపల్లె గ్రామ మహిళలకు నిర్వహించడం జరిగింది.డాక్టర్. డి. ఉమా దేవి మాట్లాడుతూ శా రీ పెయింటింగ్ పైన ఆసక్తి ఉన్న మహిళలకు శి క్షణ ఇవ్వడం ద్వారా వారు స్వయం ఉపాది సాధిం చగలరని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని, తాము ఉపాధి పొందడమే కాకుండా ఇతరు లకు కూడా ఉపాధి అవకాశాలు ఇచ్చే స్థాయికి ఎదగగలరని తెలిపారు ఎం.పద్మమహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసి స్టెంట్ డాక్టర్ ఎం. ఇంద్రాణి సహకరించారు. .



## తహసిల్దార్ హత్యను ఖండించిన రెవెన్యూ ఉద్యోగులు



నిరసన తెలపుతున్న దృశ్యం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**విజయనగరం జిల్లా కొండపల్లె తహశీల్దార్ రమణయ్యను కొందరు హత్య చేసిన ఘటనపై మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేస్తూ తహసిల్దార్ రమణయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.రమణయ్యహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా హత్యకు కారకులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు .అంతేకాకుండా తహశీల్దార్ రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అధిక భూ వివాదాలు ఉన్న మండలాల తహశీల్దార్లకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు.విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై విధులకు ఆటంకం కలిగించి దాడులుకు పాల్పడే దోషులపైన చర్యలు తీసుకొనేలా కఠినమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ దారుణ హత్యకు నిరసనగా శనివారం రెవెన్యూ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు కౌలేష్, ఆర్ఐ మధు సూధన్, మండల సర్వేయర్ సద్దాం హుస్సేన్, సిబ్బంది వెంకటాచలపతి, కిషోర్, విఆర్ఓలు పాల్గొన్నారు.

## బీసీల చైతన్యంతోనే రాజ్యాధికారం సాధ్యం : లాకా వెంగళరావు

నేడు బీసీల సింహగర్జన మహాసభను జయప్రదం చేయండి : అన్నా రామచంద్రయ్య పిలుపు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:**దశాబ్దా కాలంగా బీసీలను అన్ని విధాలుగా వాడుకుని అగ్రవర్ణాల కులాలు రాజ్యమేలుతున్నాయని, బీసీల చైతన్యంతో రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆ దిశగా బీసీలందరూ కలసి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు పిలుపునిచ్చారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీల హక్కుల సాధన లక్ష్యంగా ఆదివారం సా యంత్రం నాలుగు గంటలకు తిరుపతి లోని ఇందిరా మైదానంలో నిర్వహించే బీసీల ప్రజా సింహగర్జన యాత్రలో భాగంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు విజయవంతం చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ పిలుపు నిచ్చారు. తమ స్వార్ధ రాజకీయాల కోసం సమాజ నిర్మాణానికి ఉపయోగపడిన బీసీ కులాలను ఆధిపత్య కులా లు వారి అవసరాలకు వా డుకుని అణచివేస్తున్నా రని మండపడ్డారు. బీసీ ల రాజ్యాధికారం కోసం గ తేడాది డిసెంబర్ 7న ఇచ్ఛాపురం నుండి మరో స్వాతంత్ర పోరాట రథయాత్రను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా 99 నియోజకవర్గాల ప్రజలను, బీసీలను చైతన్యం చేస్తూ 100వ ముగింపు సభను తిరుపతిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉరాష్ట్ర వ్యాప్తంగా 90 అసెంబ్లీ స్థానాలు, 13 పార్లమెంటు స్థానాలు, మహిళా రిజర్వేషన్ బి ల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, స్థానిక సంస్థల కోటలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్ల కేటాయింపు. బీసీల డిమాండ్ల సాధన కోసం ఆదివారం ఇందిరా మైదానం వేదికగా ప్రజా సింహ గర్జన ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకతీతంగా నిర్వహించే ఈ సభకు బీసీ నేతలు బీదా మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నారని, రాజ్యాధికారం కోసం నిరసిస్తున్న బీసీ సింహ గర్జన సభను బీసీ సామాజిక వర్గాల ప్రజలందరూ అగ్రకులాలకు కళ్ళు బైర్లు గమ్మేలా హాజరుకావాలన్నారు. బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నేడు బీసీల్లోని వృత్తి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని, 139 బీసీ కులాలు అల్పసంఖ్యాక కులాల చేతిలో అభివృద్ధికి నోచుకోక వెనక్కు నెట్టబడుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల నుండి యావత్తు బీసీ సామాజిక వర్గ ప్రజలను ఒక తాటిపై తీసుకువచ్చి బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాడు తున్నామన్నారు. బీసీలకు తగినన్ని సీట్లు ఇవ్వకపోతే గర్జన సభలో తీర్మానం చేసి బీసీలందరం నోటాకు ఓటు వేస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. దాదాపు పదివేల మందితో జరిగే ఈ సింహ గర్జన సభ ద్వారా రాజకీయ పార్టీలు ఇప్పటికైనా కళ్ళు తెరచి బీసీ సామాజిక వర్గానికి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపు చేయా లన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నూకానమ్మ, అశోక్ సామ్రాట్ యాదవ్, ఆనంద్ యాదవ్, కట్టా జయరాం యాదవ్, జగన్నా థం, మాసూమయ్యా, శివశంకర్ నాయక్, రఫీ, బుజ్జి పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా సీఎం జగన్ మార్చారు

మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆరోపించారు.తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఓటమి భయంతో వైసీపీ ప్రభుత్వం అప్ర జాస్వామ్యక చర్యలకు పాల్పడుతుందన్నారు.యువతను వైయస్ జగన్మోహన్ రెడ్డి దగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో50,250 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉంటే 6,100పోస్టులకు మాత్రమే నోటఫికేషన్ ఇవ్వడం దారుణం అన్నారు.ఎన్నికల సమయంలో ప్రభుత్వం విడుదల చేసింది మెగా డిఎస్సి దగా డిఎస్సిగా ఉందని మండిపడ్డారు.ఎపిని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత సిఎంకే చెల్లుతుందనీ విమర్శించారు.పోలీసులే గంజాయిని విక్ర స్తుండడం బాధాకర మన్నారు.ఎపికి పెట్టుబడులు తీసుకు రాలేదు,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కరువయ్యాయి అని బాధపడ్డారు.రాష్ట్ర ప్రజలు టిడిపి-జనసేన పరిపాలన కోరుకుంటున్నారు.దొంగ ఓట్లతోనే వైసిపి నేతలు ప్రతి ఎన్నికల్లోను గెలుస్తున్నారనీ గుర్తు చేశారు.దొంగ ఓట్ల వ్యవహారంలో 22 మంది ఉన్నత స్థాయి అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకున్న విషయం అందరికీ తెలుసు అన్నారు.దొంగ ఓట్ల చేర్పిస్తున్న వైసిపి నేతలకు ప్రభుత్వ అధికారులు సహకరించ వద్దని హితవు పలికారు.మీ ఓటు ఉందో లేదో ప్రతి ఒక్కరు సరిచూసు కోవాలని సూచించారు.తిరుపతిలో వైసిపి కార్పొరేటర్లు దొంగ ఓట్లను నమోదు చేయించారనీ తెలియజే శారు .దొంగ ఓటర్లను గుర్తించి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళుతున్నాం అని చెప్పారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా కార్పొరేటర్ నగర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పై అవగాహన

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఇ .కోనప్రభ శనివారం విశ్వవిద్యాలయంలోని నర్సింగ్ వి ద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్. కోనప్రభ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొం దించుకోవడం చాలా అవసరమని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే విలువలు , నైపుణ్యాల ను పెంచుకోవాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ బండి రుక్మిణి మాట్లా డుతూ విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత ,అంకితభావం, సమ యపాలన, సానుకూల దృక్పథం, క్రమశిక్షణను అలవర్చుకుని, నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళినప్పుడే నిర్దేశించుకున్న ల క్ష్యాన్ని సులువుగా చేరుకోగలరని సూచించారు. అనంతరం ఆ మె లక్ష్యాన్ని ఏర్పంచుకోవడం, లక్ష్య సాధనలో ఎదురయ్యే సవా ళ్లను అధిగమించడం, ఒత్తిడిని అధిగమించడం, సమయపాలన మొదలైన అంశాలపై విద్యార్థును లకు అవగాహన కల్పిం చారు. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాభవాని, మహి ళా అధ్యయన కేంద్ర సిబ్బంది ప్రీతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కోనప్రభ



## కాణిపాకంలో అభివృద్ధి పనులు పరిశీలించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా చీఫ్ ఇంజినీర్

**ఐర్లాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయ అవణలో శరవేగంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులు ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా చీఫ్ ఇంజనీరింగ్ ఎస్.శ్రీనివాసులు శనివారం ఉదయం పరిశీలించారు. నూతనంగా 5 కోట్లు రూపాటలతో నిర్మించిన లడ్డు పోటు, నూతన క్యూకాంప్లెక్స్ స్థలం, నూతన అన్నదానానికి ఆధునీకరణ చేస్తున్న పనులు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆలయానికి వెళ్లే దారిలో శిల్పాలతో అన్వేటీ మండపాలు, నూతనంగా జరుగు నున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను, మాస్టర్ ప్లాన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధిపనులు గురించి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ.వెంకటేశు,ఇంజినీరింగ్ శాఖ ఈ ఈ వెంకట నారాయణ లు వివరించారు. ఈక్యాక్రమంలో ఎఈలు శివ ఆంజనేయులు అరవింద్, దేవస్థానం కాంట్రక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుల అరెస్ట్

**- సిబ్బందిని అభినందించిన ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణ పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను రేణిగుంట పోలీసులు అరెస్ట్ చేశారు. రేణిగుంట, తిరుపతి రైల్వే స్టేషన్ పరిసరాలు, అలిపిరి పార్కింగ్, కోడూరు పట్టణం ప్రాంతాలలో వాహనాలు మాయంపై తరచూ ఫిర్యాదులు పెరుగుతుండడంతో తిరుపతి అర్బన్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచడంతో రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో వేణుగోపాలపురం క్రాస్ వద్ద వాహన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న కలిశెట్టి సుబ్రహ్మణ్యం, గిద్దలూరు సుబ్రహ్మణ్యం, సయ్యద్ అబ్దుల్ కరీం లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు వెల్లడించడంతో వారి నుంచి 41 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ తిరపతి రేణిగుంట పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీలకు గురవుతుండడంతో ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామన్నారు. రేణిగుంట పోలీస్ స్టేషన్ ఐడి పార్టీకి చెందిన కానిస్టేబుళ్లు సోమశేఖర్, సూర్యనారాయణ, భాషావాలి, ప్రత్యేక టీంగా ఏర్పడి దొంగలు పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించారన్నారు. ఐడి పార్టీ టీం ను ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి, రేణిగుంట డిఎస్పి భవ్య శ్రీ, సిఐలు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

## సంక్షేమ సారథి జగనన్నకు జేజేలు..

**- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలతో పేదల బ్రతుకులు మార్చుతున్న సంక్షేమ రథ సారథి జగనన్నకు అక్కడి జనం జేజేలు పలికారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేసి కష్టంలో నేనున్నాను అంటూ అండగా నిలిచిన ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. చంద్రగిరి మండలం కందుల వారి పల్లి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు గజ మాలలు వేసి పూలతో అపూర్వ స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామ దేవతలకు పూజలు చేసిన హర్షిత్ రెడ్డి ఆపై ప్రతి గడపలో సంక్షేమ పథకాల జాబితాను అందిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు, ఇంతకాలం జరిగిన అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగాలంటే మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలని అభ్యర్థించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును మరువలమని స్థానిక ప్రజలు గుర్తు చేశారు. కరోనా కష్టంలోనే కాదు, వరదలు వచ్చినప్పుడు కూడా ఎవ్వరికి ఏ అవసరం ఉన్నా ఆయనే ముందుకు వచ్చి సాయం చేశారని, అడగకనే అన్నీ ఇచ్చే నాయకుడు దొరకడం తమ అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. పలు చోట్ల కర్పూర హారతులతో చెవిరెడ్డి బిడ్డ హర్షిత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన మహిళలు వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



## హర హర తీర్థం పురాతన శివాలయం / పునర్ నిర్మాణం పనులు పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి అనుబంధ దేవాలయం పనస కోణంలో వెలిసిన హర హర తీర్థంలో పురాతన శివాలయాలను పునర్నిర్మాణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పనస కోణంలో వెలిసిన హర హర తీర్థంలో శివాలయము శిథిలావస్థ చేరుకుంటే ఆ శివాలయాన్ని పూర్తిగా తొలగించి. పునర్నిర్మాణ పనులను చేపట్టాం. పున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలోగా కుంభాభిషేకం నిర్వహించాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా హరహర తీర్థంలో శివాలయం కి కావాల్సిన నూతన శివలింగం, నందీశ్వరుడు విగ్రహంను వెంటనే తెప్పించి జలవాసం దానవాసంలో పెట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అమ్మవారి ఆలయము పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభంమైంది. హరహర తీర్థంలో స్వామి అమ్మవార్ల నూతన ఆలయాలు త్వరలోనే మహా కుంభాభిషేకం నిర్వహిస్తామని ధర్మకర్త మండలి యొక్క ఆశయమని తెలియజేశారు. గిరిప్రదక్షిణలో దట్టమైన పచ్చదన ప్రాంతంలో హర హర తీర్థం ఉన్నది ఈ హరహర తీర్థం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది తెలిపారు. అదేవిధంగా ఈ హర హర తీర్థంకి వెళ్లడానికి కనీసం రోడ్డు వసతి కూడా లేకుండా ఉండేది కానీ ఇప్పుడు హర హర తీర్థానికి వెళ్ళడానికి సిమెంట్ రోడ్డు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి వచ్చే శివరాత్రికి వచ్చే భక్తులందరూ కూడా హర హర తీర్థంకి స్వామి వారి దర్శనం భాగ్యం కలిగే విధంగా ఏర్పాటు చేస్తున్నమని అన్నారు. అదేవిధంగా అక్కడ అక్కడ ఉన్న శిల్పులకు దేవస్థానం సపతి కుమార్ సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు మరియు కాంట్రాక్టులు పాల్గొన్నారు.



అలహాబాద్ తీర్థం పనులు పరిశీలిస్తున్న దేవస్థానం చైర్మన్ శ్రీనివాసులు

## నిరంతర వైద్య విద్య విజయవంతం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్విమ్స్ ఎండొక్రైనాలజి, బయోకెమిస్ట్రీ ఫార్మకాలజి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్ అవర్ణ ఆర్ బిట్లా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండోక్రైనాలజి విభాగాధిపతి డా? అలోక్ సచన్ మాట్లాడుతూ... పిల్లలు పొట్టిగా ఉండటం అనేది ఒక సాధారణ సమస్య. వయస్సు, లింగ సరిపోలిన పిల్లల కోసం ఎత్తు మూడవ శాతం కంటే తక్కువగా ఉన్న పిల్లవాడు అదే జాతి- జాతి సమూహంతో పోల్చితే సాధారణంగా చిన్నదిగా పరిగణించబడుతుందన్నారు. కొన్ని సందర్భంలో జన్యుపరమైన సమస్యల వల్ల ఇది సంభవిస్తుందని, చికిత్స కోసం గ్రోత్ హార్మోన్ చికిత్స సూచించబడుతుందని తెలిపారు. తీవ్రమైన పొట్టితనాన్ని కలిగి వున్న పిల్లలు ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 థెరపీ నుండి ప్రయోజనం పొందవచ్చునని పేర్కొన్నారు. ఇటువంటి సిఎంఇ కార్యక్రమాల ద్వారా ప్రపంచంలో వస్తున్న ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకునేం దుకు మంచి వేదికకానున్నదని తద్వారా యువ వైద్యులకు, వైద్య విద్యార్థులకు, పారా మెడికల్ విద్యార్థులకు నూతన వైద్య విజ్ఞానాన్ని అందించచ్చునని తెలిపారు. స్విమ్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజి అసోసియేట్ ప్రొ డా.గాయత్రి "పొట్టి తనానికి కారణాలు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోకెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొ డా. మమత "పొట్టితనానికి సంబంధించిన జీవరసాయ మూల్యాంకనం అనే అంశంపై. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజీ అసిస్టెంట్ ప్రొ డా ఎం. కీర్తన "పొట్టి తనానికి గ్రోత్ హార్మోన్ థెరపీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మ కాలజీ అసిస్టెంట్ ప్రొ డా సి.పల్లవి "తక్కువ పొడుగులో జిఎస్ఆర్హెచ్ అనలాగ్ ఉపయోగం అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ పార్మకాలజి విభాగా ధిపతి డా ఉమామహేశ్వరరావు, పిజి వైద్య, ఎంబిబిఎస్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఎస్పీ పరమేశ్వర రెడ్డికి సర్పంచ్ నగేష్ సత్కారం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ ఎస్.పి. పరమేశ్వర రెడ్డిని కలిసిన రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేష్. శనివారం రేణిగుంట పోలీస్ స్టేషన్లో ను సందర్శించిన ఆయనను కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద్భంగా సర్పంచ్ నగేష్ మట్లాడుతూ పవిత్ర పుణ్య క్షేత్రం స్థలమైన తిరుపతిలో ప్రశాంత వాతావరణం కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించి జిల్లాకు భద్రత విషయంలో గొప్పగా బాధ్యతలను నిర్వహించినందుకు తమకు మా రేణిగుంట మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. భవ్య కిషోర్, సీఐలు సుబ్బారెడ్డి, సుబ్బారాయుడు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ఎం.ఎస్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### కాణిపాకం ఆలయంలో వరసిద్ధి వినాయక

## వైభవం ప్రథమ గ్రంథానికి ప్రత్యేక పూజలు



**ఐర్లాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం వారు మొదటిసారిగా ముద్రించిన శ్రీ వరసిద్ధి వినాయక వైభవం ఉపాసన విధానం గ్రంథం వైభవం ఉపాసన విధానం గ్రంథం, స్వామివారి చరిత్ర గ్రంథాలకు శనివారం ప్రధాన ఆలయంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ.మోహన్‌రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వైభవం గ్రంథాన్ని భక్తులకు అందుబాటులో ఉంచుతామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్, ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలుపారు.



## వైసీపీ నుండి టీడీపీలో చేరిక

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** అధికార వైసిపిని వీడి తెలుగుదేశంపార్టీలో శాంతిపురం మండలంలోని మఠం పంచాయతీ వైసిపి సర్పంచ్ మురళి, ఎంపీటీసీ చంద్ర చేరారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్పంచ్ మురళి ఎంపిటిసి చంద్ర చేరారు. పార్టీలో చేరిన ఇరువురిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వైసిపి పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశామని, ఆ పార్టీలో గుర్తింపు లేదన్నారు. వైసిపి ప్రభుత్వం పంచాయితీ నిధులను సక్రమంగా ఇవ్వకపోవడంతో గ్రామాలను అభివృద్ధి చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం తో పాటు కుప్పం అభివృద్ధి చెందాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ లో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, మనీ గోపాల్ టిడిపి నేతలు పాల్గొన్నారు.



ఇంటి పట్టాలని పంపిణీ చేస్తున్న జడ్పీటిసి

## లబ్ధిదారులు ఇళ్ల పట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** లబ్ధిదారులు ఇంటి పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం జడ్పీటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్ కోరారు. శనివారం మాంబేడు పంచాయతీ మర్రిమాకుల కండ్రిగ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి కల్పించిన ఇంటి పట్టాలను సద్వినియోగం చేసుకుని, పక్కా గృహాలను నిర్మించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు గుణశేఖర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిపై కళాశాల సిబ్బంది దాడి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాల సిబ్బంది దాడి చేసినట్టు శనివారం విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపించారు. వారి వివరాల మేరకు పుంగనూరులోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పుస్తకాల వివాదంతో కళాశాల సిబ్బంది విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు కోరారు.

## శివయ్య సేవలో పాణ్యం ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి



శివయ్య దర్శనానికి విచ్చేసిన పాణ్యం ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులుతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ వేద పండితులు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ సతీష్ మల్లి, పి.ఆర్.ఓ నాగభూషణం నాయక్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లివర్ సమస్యతో బాధపడుతున్న పాకాల మండలం దామల చెరువుకు చెందిన అహ్మద్ బాషా భార్య రజియాకు సీఎం సహాయ నిధి కింద రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఆపత్కాలంలో.. అత్యవసర పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తం రావడం పట్ల సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం తుమ్మలగుంటలోని తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. అహ్మద్ బాషా కు అత్యవసర వైద్యసేవలు అందించాలని వైద్యులు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.10 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ కార్యక్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ పనులకు భూమి పూజ చేసిన బియ్యపు పవిత్ర రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణం పాంచాలి నగర్ 14వ వార్డ్‌లో 8లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైన్ పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టిన రేణిగుంట మండల ఇంఛార్జి బియ్యపు పవిత్ర రెడ్డి. ఈ కార్యక్రమంలో పవిత్ర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందజేస్తున్నారని, ఇందులో కులమతాలు, పార్టీలకు అతీతంగా వాలంటీర్ వ్యవస్థ తీసుకొని వచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి,వైస్ ఎంపిపి సుజాత,కో ఆప్షన్ మెంబర్ అసాన్ సాహెబ్, సర్పంచ్ నగేష్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, మెంబర్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ హత్యకాండతో అధికారంలోకి రావాలని జగన్ రెడ్డి ప్రయత్నం

### - కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** బాబాయి హత్యతో సానుభూతి పొందిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ఏదో ఓ హత్యకాండతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని నగరపాలక సంస్థ కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో అభివృద్ధి బాటను మరిచిన సీఎం జగన్ సొంత చెల్లెలు షర్మిల, తల్లి విజయమ్మ, వివేకా కూతురు సునీతల హత్యకు కుట్ర చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. సంత బాబాయి హత్య విషయంలో నేరారోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డిని కాపాడడానికి లాబీఇంగ్ లు చేస్తూ బెయిల్ తెచ్చిన జగన్, తనపై విశాఖ ఎయిర్ పోర్టులో కోడి కత్తితో దాడి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న దళిత సామాజిక వర్గానికి చెందిన శ్రీనుకు బెయిలు కూడా మంజూరు చేయించకుండా ఐదేళ్లకు పైగా జైల్లో పెట్టడం సమంజసమేనా అని ప్రశ్నించారు. పులివెందుల నుండి ఎవరైనా పోటీ చేస్తే చంపడానికి వెనుకాడనని, రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం పోస్టర్లు పెట్టార అని ప్రశ్నించారు. షర్మిల, సునీత, విజయమ్మకు ఏ ఆపద జరిగిన దాని పూర్తి బాధ్యత జగన్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి వూట్ల సురేంద్ర నాయుడు, కరాటే చంద్ర, ఆనంద్ యాదవ్, విశ్వనాథం, జగన్నాథం, సురేందర్ రెడ్డి, నాగప్రతాప్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మంత్రికి గజమాల సత్కారం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గంగాధర్ నెల్లూరు వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా నారాయణస్వామి ప్రకటించడంతో ఆయనను కార్వేటినగరం గాండ్లమెట్ట కుడలి వద్ద క్రేన్ సహాయంతో గజమాలను ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామికి ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మండల వైయస్సార్ పార్టీ



కన్వీనర్ శేఖర్ రాజు, సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని చేయాలన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలోనే దాదాపు 100 కోట్ల పైగా అభివృద్ధి పనులు చేశారని, అభివృద్ధి పనులు చూసి తిరిగి వైఎస్ఆర్ పార్టీ గెలుపు తథ్యమన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అభిమానులు దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మన్నెమ్మ, రామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యులు ధన శేఖర్ యాదవ్, ఆనంద్, మురుగయ్య, శ్రీనివాసులు, నందిని, కమలమ్మ, కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు జ్యోతి పవన్ కుమార్, దివ్య, భారతి, సుందర్ రాజ్ ఆదాం, తులసి, నవీన, గుణవతి, పుష్పాంజలి, వైయస్సార్ పార్టీ నాయకులు చందు రాజు, శేషాద్రి, గోపి, ఎస్ఆర్ పురం మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు గోపి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణం పరిశుభ్రతకు సహకరించాలి

- వ్యర్థ పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ పడేస్తే చర్యలు
- ప్రతి చికెన్ దుకాణం వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలి
- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ అధ్యక్షతన కుప్పం మున్సిపాలిటీలోని చికెన్, మటన్, ఫిష్ దుకాణదారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో క్లీన్ చేసే వ్యర్థ పదార్థాలను టౌన్‌లో ఎక్కడికి అక్కడే నిర్లక్ష్యం చేసి వేయడం వలన ఆవ్యర్థ పదార్థాలు దుర్వాసన గురై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కావున శనివారం మున్సిపల్ కమిషనర్ మేడం, కుప్పం అర్బన్ ఎస్ఐ సమక్షంలో ఈ సమావేశంను నిర్వహించడం జరిగిందని తెలిపారు.కుప్పం మున్సిపాలిటీని శానిటేషన్ సిబ్బందికి అందరూ సహకరిస్తూ మీ వ్యర్థ పదార్థాలను మున్సిపల్ సిబ్బందికి అందించడం జరిగితే వారు దానిని డంపింగ్ యార్డ్‌లో వేయడం జరుగుతుంది అని తెలిపారు.దీనివల్ల కుప్పం టౌన్ శుభ్రంగా ఉండడానికి దోహదపడుతుంది దీన్ని ఎవరైనా నిర్లక్ష్యం చేసి విలేకరులకు గానీ,పబ్లిక్ గానీ స్థానికులు వేసే వ్యర్థ పదార్థాలు పగల్లో గాని రాత్రిలో గాని వేసేది మున్సిపల్ కార్యాలయానికి గాని అర్బన్ పోలీస్ స్టేషన్లో గాని ఎవరైనా సమాచారం అందిస్తే ఆ దుకాణదారులపై



కొన్ని సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు కూడా తరలించడం జరుగుతుంది అని తెలిపారు. ఎవరూ చట్టానికి విరుద్ధంగా ఉండకూడదని తెలియజేసారు.మనమందరం కుప్పం మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి మున్సిపల్ లో ఉన్న ప్రజలు దోహదం చేయాలని చైర్మన్, కమిషనర్, ఎస్ఐలు తెలియజేశారు. అదే విధంగా చికెన్ మటన్ ఫిష్ దుకాణాలలో రేట్లు కూడా ఒక్కొక్క జాగాలో ఒక్కొక్క రేట్లు పెట్టి అమ్ముతున్నారనీ..దీనిని కూడా సీరియస్‌గా తీసుకోవడం జరుగుతుంది కచ్చితంగా అందరూ ఒకే రేటు ఫిక్స్ చేసి ప్రతి దుకాణం దగ్గర నోటీసు బోర్డులో రేట్లు కూడా తెలియజేయాలి అన్నారు.దీనిని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగన్న,సయ్యద్ అలీ, నగరాజ్, రాజ్ కుమార్, అరవింద్,ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమారేషన్, కో. కన్వీనర్ జయశంకర్ ,శానిటేషన్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం సాయంత్రం చిత్తూరులోని మెసానికల్ మైదానంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. క్రీడాకారులందరూ పోటీల్లో క్రీడా స్ఫూర్తితో మసలుకోవాలని సూచించారు. సచివాలయం, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి నుండి నైపుణ్యం కలిగిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా రాణించారని త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి చిత్తూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్,ఖోఖో, క్రికెట్ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలు, బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, కోగిలేరు సర్పంచులు రమేష్ బాబు, ఎంపీటీసీ పరందామ, మండల స్థాయి నియోజకవర్గస్థాయి ప్రత్యేక అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు శశి ప్రకాష్, నూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలో రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ చెందిన సుధాకర్ శెట్టి శుక్రవారం అకస్మాత్తుగా మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి యొక్క కుటుంబానికి వైసిపి నేతలు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్ తరపున మృతుడి కుటుంబానికి మట్టి ఖర్చులకు గాను పది వేల రూపాయలను జడ్పిటిసి శ్రీనివాసులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నిసార్, గ్రామ సర్పంచ్ లక్ష్మి మురుగేష్, వైస్ సర్పంచ్ వెంకటరమణ వైసిపి నేత రమేష్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్మశానం భూమికి పట్టా...!



పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: మండలంలోని దిన్నెపల్లి గ్రామంలో సర్వే నెంబరు 334 సబ్ డివిజన్ 6లోని ఒక ఎకరా 40 సెంట్లు భూమిని గతంలో దిన్నెపల్లి గ్రామానికి చెందిన వారికి శ్మశానానికిగాను స్థానిక రెవిన్యూ అధికారులు గుర్తించారని ప్రస్తుతం స్థానికంగా నివసించే వ్యక్తికి రెవెన్యూ అధికారులు పట్టా మంజూరు చేశారని పెద్దపంజాణి మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ ఆరోపించారు. మండల స్థాయిలోని గ్రామాలకు సంబంధించిన స్మశాన వాటికల కోసం ఎన్నో నిరసనలు, ధర్నాలు, రాసారోకోలు చేయడంతో ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామాలకు శ్మశాన వాటికల కోసం ప్రభుత్వ భూములను కేటాయించమని ఆదేశించడంతో స్మశాన వాటికకు సంబంధించిన భూములను గుర్తించారు. అందులో భాగంగా మండలం లోని రాయలపేట గ్రామపంచాయతీ గంకొండ రెవెన్యూ గ్రామ లెక్కల దిన్నిపల్లి గ్రామంలో బుడగ జంగం వారికి సర్వే నెంబరు334 సబ్ డివిజన్ నెంబర్ 6లో ఒక ఎకరా నలభై సెంట్లువిస్తీర్ణం భూమి గుర్తించి ఆ యొక్క భూమి గాను ఆర్డీవో ఎండార్స్ కూడా ఇచ్చినారు. ప్రస్తుతం ఇదే సర్వే నంబర్లు ఇదే గ్రామ ఇదే దిన్నెపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి పట్టా మంజూరు చేసి గ్రామస్తులకు స్మశాన వాటిక లేకుండా అన్యాయం చేశారని దుయ్యబడ్డారు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి దిన్నెపల్లి గ్రామానికి చెందిన వారికి కేటాయించిన స్మశాన వాటిక భూమిని గ్రామస్తులకు అప్పజెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజా ఉద్యమాలుకు ఆర్థిక చేయూతనివ్వండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సీపీఎం చేపట్టబోయే భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు ప్రజలు ఆర్థిక చేయూతనివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. సిపిఎం ఆర్థిక విరాళాలు సేకరణ కార్యక్రమం శనివారం పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు గడపగడపకు, వ్యాపార సముదాయాలు వద్దకు వెళ్లి ఆర్థిక వివరాలు సేకరించారు. అనంతరం అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు పెట్టింది పేరు సిపిఎం అన్నారు. ప్రజలు గొంతుకగా సిపిఎం ఎన్నో ఉద్యమాలను ముందుకు నడిపిందని గుర్తుచేశారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం ఉద్యమాలు చేసేందుకు సిపిఎం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాలను తుంగలో తొక్కి కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రేరేపిస్తున్న మోడీ పాలనతో దేశ భవిష్యత్తుకు ముప్పు పొంచి ఉందన్నారు. ఈ తరుణంలో భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు ప్రజలే సిపిఎంకు ఆర్థిక అండదండలు అందజేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పట్టణ బాధ్యుడు గంధం మణి, పెనగడం గురవయ్య, ఈశ్వరయ్య, గురునాథం, రాజా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవిన్యూసహాయకుల నూతన కార్యవర్గం ఎన్నిక



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను గ్రామ రెవిన్యూ సహాయకులు కలరు.అందులో ప్రతి సంవత్సరం వారి సమస్యలు పరిష్కారములు,నైట్ డ్యూటీలు, ఇంచార్జ్‌లు పరిష్కారాల కొరకు సంఘ ఎన్నికలు నిర్వహిస్తుంటారు.ఈ సందర్బముగా మండలంలో అధ్యక్షుడి గా రెడ్డిరాజు (లద్దిగం),ఉపాధ్యక్షుడుగా రెడ్డెప్ప(దుర్గసముద్రం), ఖోశాధికారిగా భాస్కర్(కొండామర్రి),,సహాయ ఖోశాధికారిగా రెడ్డెప్ప(గడ్డంవారిపల్లి) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించండి



పార్టీ నాయకులతో ప్రచారంలో విజయానంద రెడ్డి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో గుడిపాల పంచాయితీ నందు ఈరోజు వైసిపి నాయకుల మధ్య చిత్తూరు వైసిపి సమన్వయకర్త విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విజయానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో చిరునవ్వు చూడడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని మీ అమూల్యమైన ఓటును మళ్లీ జగన్ ప్రభుత్వానికి వేసి గెలిపించాలని ప్రజలను కోరారు విద్య వైద్య రంగంలో ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి బాటలో పయనించే ప్రభుత్వమే వైసీపీ ప్రభుత్వమని ఆయన తెలిపారు సంక్షేమ పథకాలు అర్హులకు ప్రతి ఒక్కరికి అందించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు కుల మతం పార్టీలను బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం ముఖ్య పాత్ర వహిస్తుందని ఆయన తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి మళ్లీ అధికారంలో తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన ప్రజలకు వివరించారు. కరపత్రాలతో కూడిన ప్రచారాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ఎల్లప్పుడు మీ సేవకుడిగా సేవలందిస్తారని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీకి చెందిన తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చిన గొప్ప నాయకుడు విజయనందరెడ్డిని హరి ప్రసాద్ తెలిపారు. ప్రజలు త్రాగునీటి అవసరాలను తమ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన సమస్యను వివరించి తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచారు అలాంటి గొప్ప నాయకుడిని ప్రజలు గుర్తించి మీ అమూల్యమైన ఓటును వైసిపి ప్రభుత్వానికే వేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో చిత్తూరు వైసిపి సమన్వయకర్త విజయానంద రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు జనార్ధన్, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, గుడిపాల ఎంపీటీసీ హరి ప్రసాద్, కుప్పగానపల్లె సర్పంచ్ మధుసూదన్ రాయల్, వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్, సర్పంచి మధు, మండల కన్వీనర్ సాయి, మండల యూత్ ప్రెసిడెంట్ శింబు, వైసీపీ కార్యకర్తలు కొత్తపల్లి సాయి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశి అలివేలమ్మ మృతి బాధాకరం

### - నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** చోడవరం గ్రామపంచాయతీకి చెందిన బీసీ సెల్ నాయకుడు గ్రామ కమిటీ అధ్యక్షులు కాశి తాతయ్యతల్లి కాశి అలివేలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే చోడవరం గ్రామానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుమారుడు తాతయ్యను ఓదార్చుతూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాసరం భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, బీసీ సెల్ నాయకులు సురేంద్ర యాదవ్, యూనిట్ ఇంచార్జ్ మునిరాజా, ఎస్సీ సెల్ నాయకులు వెంకటయ్య, గురునాథం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా అలివేలమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఇ.కోనప్రభ శనివారం నర్సింగ్ విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించారు. డాక్టర్. కోనప్రభ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరమన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే విలువలు, నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ బండి రుక్మిణి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత ,అంకితభావం, సమయపాలన, సానుకూల దృక్పథం, క్రమశిక్షణను అలవర్చుకుని, నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళినప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోగలరని సూచించారు. అనంతరం ఆమె లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం, లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను, ఒత్తిడిని అధిగమించడం, సమయపాలన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాభవాని, మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది ప్రీతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## భారతరత్న గ్రహీత లాల్ కృష్ణ అద్వానీకి అభినందనలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి లాల్‌కృష్ణ అద్వానీకి ప్రతిష్టాత్మకమైన భారతరత్న పురస్కారం లభించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం చాలా ఆనందంగా గర్వంగా ఉందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆయన అచంచలమైన అంకితభావానికి, అసాధారణమైన నాయకత్వానికి, మరియు దేశానికి విశేషమైన కృషికి గుర్తింపుగా, శ్రీ లాల్ కృష్ణ అద్వానీని దేశంలోని అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సత్కరించారని తెలిపారు. మాజీ ఉప ప్రధానమంత్రిగా, జాతీయ భద్రత, ఆర్థిక విధానాలు మరియు సామాజిక సామరస్యానికి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ చేసిన కృషి భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసింది. అతని రాజనీతిజ్ఞత మరియు సమాజ అభివృద్ధికి చూపిన అంకితభావం ఆదర్శప్రాయమైనవి, దేశవ్యాప్తంగా ప్రజల గౌరవాన్ని మరియు అభిమానాన్ని చూరగొన్నాయి అని తెలిపారు.భారతరత్న ప్రదానం ఆయన అసాధారణమైన నాయ కత్వానికి, మన వైవిధ్యమైన, శక్తివంతమైన ప్రజాస్వామ్యం యొక్క ఆదర్శాలకు నిబద్ధతకు తగిన గుర్తింపు అన్నారు. ఈ మహత్తర సందర్భంలో శ్రీ లాల్ కృష్ణ అద్వానీ, ఆయన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. అతని నిరంతర మార్గదర్శకత్వం మరియు జ్ఞానం మన గొప్ప దేశం యొక్క సేవలో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది అని తెలిపారు.

## బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురం పంచాయతీ తొండమాన్ గ్రామంలో ఇంటింటికి మీ బొజ్జల ఎన్నికల ప్రచారం బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి నిర్వహించారు, ఇంటింటికి తిరిగి టిడిపి సంక్షేమ పథకాలు కరపత్రాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయూతకు అడ్డం పడ్డ అధిక విద్యుత్ కనెక్షన్‌లు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**మండలంలోని, ఇందిరానగర్ సచివాలయం పరిధిలోని పద్మావతిపురంలో నివసించే భారతికి చేయూత పథకానికి అధిక విద్యుత్ కనెక్షన్లు ఆధార్‌కు లింక్ కావడంతో సంక్షేమ పథకంకు అడ్డు తగిలిన విషయం వెలుగులోకి వచ్చినది.వేర్వేరు ఊర్ల నుండీ భారతి పేరున ఉన్న విధ్యుత్ కనెక్షన్ లు ఆధార్ లింక్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 18,750 రూపాయలకు అడ్డు తగిలింది.గతం లో విడుదల చేసిన 3 పర్యాయాలు భారతి అను ఈమెకు ఏడాదికి 18,750/- చొప్పున పథకం అందింది. ఈ విషయంపై డిడిఈ చంద్రనాయక్ ను వివరణ కోరగా స్థానిక ఏఈతో చెప్పి వాటిని తప్పిస్తానని హామీ ఇచ్చారు.



## పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా

# ఆసుపత్రులు ఉండాలి

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మి షా

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులలో ఆధునిక సదుపాయాలు కల్పించి, వైద్య సిబ్బంది నియామకం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మి షా తెలిపారు. శనివారం రుయా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, క్యాజువాల్టీ, ఐసియూ, స్పెషాలిటీ వార్డులు, వివిధ విభాగాలను, వాటిలో టాయిలెట్స్ శుభ్రతలను జిల్లా కలెక్టర్ పరిశీలించి శానిటేషన్ మెరుగుపడాలి అని సూచించారు. అలాగే రుయా ఆసుపత్రిలోని ప్రభుత్వ సీటీ స్కాన్ విభాగాన్ని పరిశీలించారు. రోజుకు సరాసరి స్కానింగ్‌కు వస్తున్న వివరాలు పరిశీలించారు. నవజాత శిశువుల విభాగం అక్కడ అందుతున్న సేవలు పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి కలెక్టర్ కు వివరిస్తూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసవాలు నెలకు సుమారు వెయ్యి జరుగుతున్నాయని, ఇది రాష్ట్రంలోనే అత్యధిక ప్రసవాలు జరిగే ఆసుపత్రుల్లో రెండవది అని అన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక, టీబీసీడి యూనిట్ నిర్మాణం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, ఎమర్జెన్సీ విభాగాలు 24గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీహరి, రూయ ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, స్విమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్, స్విమ్స్ సూపరింటెండెంట్ రామ్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి ఈ ఎస్ ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి తేజేశ్వరి పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయండి

### : కమిషనర్ అదితి సింగ్



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** రాబోవు ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఓట్లు వేసే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు సరిగా వుండేలా చూడాలని తిరుపతి ఓటర్ నమోద్ అధికారి, కార్పొ రేషన్ కమిషనర్ అదితి సింగ్ అధికారులు ఆదేశించారు. నగర పరిధిలోని పట్నూలు వీధి, ఎర్రమిట్ట, తిమ్మినాయుడు పాళెం, పోస్టల్ కాలనీ, అక్కారం పల్లిలో వున్న పోలింగ్ కేంద్రాలను శనివారం కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ముఖ్యంగా రెండు డోర్లు వున్నాయా, లైట్లు, స్విచ్ బోర్డులు కరెక్టిగా వున్నాయా, తాగునీటి వసతి, మరుగుదొడ్డు వుండేలా చూడాలని ముఖ్యంగా వృద్ధులు, వికలాంగుల కోసం ర్యాంపులు వుండేలా తగు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. సెక్టొరల్ ఆఫిసర్లు బిల్వోల సహకారంతో తిరుపతిలోని అన్ని పోలీంగ్ బూతులపై తగు నివేదికను సిద్దం చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ డిఈలు సంజీవ్ కుమార్, శ్రావణి, సెక్టొరల్ ఆఫిసర్లు, బిల్వోలు వున్నారు.

## పలమనేరు నియోజకవర్గం అబ్జర్వర్‌గా మాజీ ఎమ్మెల్యే ఎస్వీవి నాయుడు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రా కదలి రా ఈనెల 6న పలమనేరు నియోజకవర్గంలో జరుగు రా కదలి..రా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు పలమనేరు నియోజకవర్గం అబ్జర్వర్‌గా శ్రీకాళహస్తి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌సివి నాయుడును నియమించారు, నియోజవర్గ ఇన్‌చార్జి అమర్నాథ్ రెడ్డి, అబ్జర్వర్ ఎస్వీవి నాయుడు కలిసి రా కదలిరా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఏర్పాట్లు గురించి నాయకులతో చర్చించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ అబ్జర్వర్ ఎస్వీవి మాట్లాడుతూ రా కదిలి రా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను నియోజకవర్గ నాయకులను కార్యకర్తలను సభకు తరలివచ్చి సభనువిజయవంతం చేయాలని, కోరారు,అదేవిధంగా ఆయనను ముఖ్యమంత్రిగా చేయడమే మన లక్ష్యంగా పనిచేయాలని, అన్నినియోజకవర్గ నాయకులను కార్యకర్తలను, కోరారు, ఈ కార్యక్రమంలో పార్లమెంటు మహిళా సభ్యులు చక్రాల ఉష, టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు,

# శ్రీవారి సేవలో పీఠాధిపతులు

### నేడు తిరుమలలో ధార్మిక సదస్సు ఆరంభం



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఇలవైకుంఠంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని వివిధ పీఠ, మఠాధిపతులు దర్శించుకున్నారు. దేవానంద చిన్న జీయర్ స్వామి., కుక్కే సుబ్రమణ్య పీఠాధిపతి విద్యా ప్రసన్న తీర్థులు, వ్యాస రాజు మఠం పీఠాధిపతి విద్యా తీర్థ స్వామీజీ, సత్యానంద ఆశ్రమం శ్రీహరి తీర్థ నంద స్వామి, విశ్వగురు ఆశ్రమం విశ్వయోగి స్వామీ జీ, భువనేశ్వరి తీర్థ చిదానంద ఆశ్రమం సత్యానంద భారతి స్వామి,



కడప బ్రహ్మంగారిమఠం విరజానంద స్వామీజీలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు పీఠాది., మఠాధిపతులను శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు. అంతకమునుపు ఆలయ మహా ద్వారం వద్ద చేరుకున్న పీఠాది, మఠాధిపతులను ఆలయ అధికారులు ఆలయ అర్చకులు ఇస్థికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పాత్రికేయులు

### - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సమాజ సంక్షేమం కోసం నిస్వార్థ సేవలు అందించే పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాంటి వారిని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏపీయూడబ్ల్యూజే డైరీని చిత్తూరు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఆవిష్కరించారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపుపై ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోకనాథన్, జిల్లా నాయకులు చిత్తూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ కలెక్టర్, ఎస్పీతో ప్రస్తావించగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాత్రికేయుల సంక్షేమానికి ఇంటి స్థలాల మంజూరు జీవోను తీసుకురావడం అభినందనీయమన్నారు. వీలైనంత త్వరలోనే చిత్తూరు జిల్లాలో పాత్రికేయులు అందరికీ ఇంటి స్థలాలను ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే యూనియన్



ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి

కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పాత్రికేయులంతా ఐక్యంగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ, సీనియర్ పాత్రికేయులు సుభాష్ బాబు, మూర్తి, కార్యవర్గ సభ్యులు చంద్ర, పాత్రికే యులు వీర రాఘవులు నాయుడు, రమేష్ బాబు, జయ ప్రకాష్ నాయుడు, గజపతి, శివప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలపై ఉక్కు పాదం

### - ఎన్నికల నేపథ్యంలో పటిష్ట తనిఖీలు చేపట్టాలి

### - జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో అక్రమాలపై ఎలాంటి ఉపేక్ష లేకుండా పటిష్టంగా ఉక్కు పాదం మోపి అరికట్టాలని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి పోలీసులను ఆదేశించారు. శనివారం పోలీసు అతిథిగృహం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి జిల్లాలోని సెబ్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీలలో భాగంగా నూతనంగా తిరుపతి జిల్లాకు వచ్చిన సెబ్ అధికారులతో ముఖ పరిచయం చేసుకుని జిల్లా భౌగోళిక, సాంస్కృతిక విశిష్టతను గురించి జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశంలోని రెండు మహానగరాలు ఆయన చెన్నై, బెంగళూరులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో అనుసంధానించే కీలకమైన సరిహద్దు జిల్లాగా తిరుపతి జిల్లా ఉన్నదిఅన్నారు. అదే సమయంలో ఆ మహానగరాల నుండి జిల్లా మీదుగా రాష్ట్రంలోకి మద్యం, నాటు సారా, మత్తు పదార్థాలు, నగదు వంటి అక్రమ రవాణా జరిగే అవకాశం ఉందని, కాబట్టి సంప్రదాయక వేగు వ్యవస్థను క్షేత్రస్థాయిలో పటిష్ట పరచుకుని ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా సమూలంగా అడ్డుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రానున్న నాలుగు నెలలు అత్యంత కఠిన తరంగా ఉంటాయి. అయినా కూడా సునాయాసంగా ఆ సవాళ్లు అన్నింటినీ ఎదుర్కొని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థవంతంగా చట్టబద్ధంగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. అనవసరంగా అత్యుత్సాహం ప్రదర్శించి సెబ్ శాఖకు చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని బార్ అండ్ రెస్టారెంట్ల గత ఆరు నెలల ఇండెంట్ లను ఎస్ హెచ్ ఓ లు తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏమైనా అవకతవకలను గు



ర్తించిన ఎడల ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమ మద్యం అమ్మకాలను నిలువరించాలన్నారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు రాష్ట్ర సరిహద్దుల వెంబడి అవసరమైన నూతన చెక్పోస్టులను ఏర్పాటు చేసి అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే రాష్ట్రంలోకి అనుమతించాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకొని సమగ్రంగా దర్యాప్తు చేయాలన్నారు. అంతేకాకుండా రైళ్ల ద్వారా ఇటీవల కాలంలో అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంది. కాబట్టి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా టాస్కోర్స్, పోలీస్ శాఖల సమన్వయంగా రైళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వర్తించి అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. ఇంటెలిజెన్స్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, టెక్నికల్ విభాగాలు స్థానిక పోలీస్ వారితో ఎల్లవేళలా అనుసంధానంగా పనిచేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన సెబ్ అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సెబ్ జిల్లా అదనపు ఎస్పీ రాజేంద్ర, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, సెబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇందిరా మైదానంలో

# బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాటం

**- విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకావెంగళరావు యాదవ్, బీసీ జేపసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవులు**



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాటం చేస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా డాక్టర్ లక వెంగళ రావు యాదవ్ మాట్లాడారు. బీసీల ఐక్యత కోసం రాజ్యాధికార దిశగా మరో స్వాతంత్ర పోరాటం చేస్తున్నామని ఇందులో భాగంగా రథ యాత్ర ద్వారా 13 జిల్లాల్లో పూర్తి చేసుకుని శ్రీ వారి పాదాల చెంత ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రెండు కులాలు మాత్రమే ఆధిపత్యాన్ని చలాయిస్తున్నాయని బీసీల గణన ఎక్కువగా ఉన్న వారికి లభించేది మాత్రం చాలా తక్కువ అన్నారు. భవిష్యత్తులో బీసీలు ఒక్కటై రాజ్యాధికారాన్ని సాధించుకుంటామన్నారు. అనంతరం అన్న రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 90 అసెంబ్లీ 13 పా ర్లమెంటు స్థానాలను రాజకీయ పార్టీలు కేటాయించా లన్నారు. జాతీయ పార్టీలు 275 పార్లమెంటు స్థానాలను బీసీలకు సీట్లు కేటాయించాలన్నారు. ప్రకటించిన మ హిళా రిజర్వేషన్లు బిల్లులలో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణలో కుల గణన చేపట్టాలని అన్నారు. బీసీలు రాజ్యాధికారాన్ని సాధించుకునే వరకు ఈ పోరాటం ఆగదని తెలియజేశారు. దీనిలో భాగంగా ఇందిరా మైదానంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బీసీల ప్రజా సింహ గర్జన సభకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ నేత రాష్ట్ర ఇంచార్జ్ నూకమ్మ బీసీ కుల సంఘాల నేతలు ఆవుల పాటి బుజ్జిబాబు జగన్నాథం నాగేశ్వరరావు లక్ష్మీ ప్రసన్న తురక అమర్నాథ్ బుట్ట బాబు ఆవుల నరసింహారావు ఎస్ ఎస్ యాదవ్ ఇతర బీసీ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం కార్యక్రమం. విజయవంతం చేయండి

**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఎస్ఆర్ పురం మండలం కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు జల్లా జ్యోతి రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీడీ నెల్లూరు అసెంబ్లీ కన్వీనర్ వి రాజేంద్రన్ రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు సుధాకర్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా, రాజేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పల్లెకు పోదాం.. కార్యక్రమాన్ని మండలం లోని అన్ని పంచాయతీలలో నిర్వహించాలని అందుకు ప్రవాసీలను ఎన్నుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మరియు జిల్లా స్థాయి బాధ్యత గల నాయకులు మరియు భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఐ ఎన్ టి యు సి లో ఆర్ మురళీధర్, కోమర్ల రంజిత్ కుమార్ కు

## చోటు కల్పించడం సంతోషకరం

**అధ్యక్షులు లేబూరు రత్నకుమార్**



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** ఐ ఎన్ టి యు సి విభాగంలోతిరుపతి చిత్తూరు అన్నమయ్య జిల్లాలకు ప్రధాన కార్యదర్శిగా ఆర్ మురళీధర్ను సంయుక్త కార్యదర్శిగా కోమర్ల రంజిత్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐ ఎన్ టి ఎస్ సి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్నాయని బాధపడ్డారు. ఏ ప్రభుత్వం అయితే కార్మికుల వారి సంక్షేమానికి కృషి చేస్తుందో ఆ ప్రభుత్వం నిలకడగా ఉం టుందని చెప్పారు. ఐ ఎన్ టి యు సి కా ర్మికుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సీఎం జగన్ కార్మికుల పట్ల అమలు చేస్తున్న వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. చివరికి కార్మికులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణం అన్నారు. కార్మిక చట్టాలకు రక్షణ లేకుండా పోతుందని బాధపడ్డారు. అనంతరం ఆర్ మురళీధర్ కోమర్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంజీవరెడ్డికి అలాగే రత్నకుమార్ కు అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళ నేత అనూష నాయకులు షఫీ ఉల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ సమస్యలు పరిష్కారం - వైసీపీ మహిళా నేత పవిత్ర రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న బి పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ లొ ప్రజలలో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యలు పరిష్కార దిశగా అధికారులకు ప్రజా సమస్యలను పరిష్కరించలంటు అధికారులను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు కోరారు, ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా రాజీవ్ నగర్ ప్రాంతం నందు ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నిరంతర కృషి చేశారని, వర్షాకాలంలో ఈ ప్రాంతం నందు నీటి ఎద్దడితో రోడ్లు జలమయమైతే వెంటనే ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆసమస్యలను తెలుసుకొని ఆ రోడ్లపై మట్టిని వేయించి రోడ్లను మరమ్మత్తు చేయించిన వ్యక్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసుధన్ రెడ్డి అని,ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రతిపక్ష నాయకులు మేము అభివృద్ధి పథంగా ముందుకు తీసుకుపోతామని ప్రజలను ప్రలోభాలు పెడుతున్నారని, ప్రజలు వాటిని నమ్మొద్దని గతంలో మీ కష్టాలను తెలుసుకొని మీకు సాయం చేసిన వ్యక్తికి రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సహాయపడాలని రాజీవ్ నగర్ లోని ప్రజలను కోరారు, ఇన్నేళ్లుగా ప్రజా సమస్యలు పట్టించుకోని టిడిపి జనసేన పార్టీ నాయకులు నేడు రానున్న ఎన్నికలల్లో తమ రాజకీయ స్వలాభాలకోసం, నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల్ని మభ్యపెడుతూ వారి రాజకీయ ప్రయోజనం కోసం ప్రజలను బలి పశువులు చేస్తున్నారని ,కానీ ప్రజలు తెలివైన వారిని ,వారికి సహాయం చేసిన వ్యక్తులను ఈ పర్యాయం నియోజకవర్గంలో తమ నాయకుడిగా ఎన్నుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రభాకర్, పాండు, ఆలేశ, రాజ రెడ్డి, పాండు, ఎలయ్య, రాంమోహన్, సత్య బాబు, ముని రాజ రెడ్డి, దనంజేయుల్, రమేష్ బాబు, జాని,బాలాజీ, నాగం రాజు,వెంకటేష్,భతయ్య,మంజుల, జ్యోతి,సునీత,చెంగమ్మ,విజయ్,ఆశ,కీర్తి,కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ అంటేనే భయమేస్తోంది

**2024 ఎన్నికల్లో ఎవరికి మూడుతుందో టిడిపి నేతల ధ్వజం**



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని చూస్తేనే భయమేస్తుందని 2024 ఎన్నికల్లో ఎవరికి మూడుతుందో తెలియడం లేదని టిడిపి మాజీనగర అధ్యక్షులు ఆర్ సి మునికృష్ణ సీనియర్ నేత ఊట్ల సురేంద్ర నాయుడు టిడిపి నేత ఆనంద యాదవ్ లు గజమెత్తారు ధ్వజమెత్తారు. ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చూస్తే అందరూ భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో బాబాయిని చంపి చాను భూతితో గెలుపొందారని తెలిపారు. అలాగే 2024లో ఎవరిని చంపి తిరిగి సీఎం అవుతారో తెలియ రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాబాయ్ కుమార్తె డాక్టర్ సునీతను ఇప్పటికే ఫోన్ కాల్స్ ద్వారా బెదిరించి అలాగే షర్మిలాకు సెక్యూరిటీ తగ్గించడం వెనుక దాగి ఉన్న రహస్యాన్ని చెప్పాలన్నారు. కోడి కత్తి అనేది ఒక డ్రామా అన్నారు. నిత్యం ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేసి పోలీసుల ద్వారా కేసులు పెట్టి వేధించడం బాధాకరమన్నారు. అసలు జగన్ దేనికి సిద్ధంగా ఉండాలో తెలియడం లేదని మేము అన్నిటికీ సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కరాటే చంద్ర విశ్వనాథం నాగ ప్రతాప్ జగన్నాథం ముని సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ కాదు దగా డిఎస్సీ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన మెగా డీఎస్సీ నిరుద్యోగ యువతను మోసం చేయడానికే కాని యువతకు ఉపాధి అవకాశం ఉద్దేశం కాదని పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నివేదిక మేరకు 50,892 డిఎస్సీ పోస్టులకు గానూ 6,100 పోస్టులను విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఎక్కడ జాబ్ క్యాలెండర్ కనపడలేదని, డీఎస్సీ ఊసే ఎత్తని ప్రభుత్వం ఎన్నికల ముందు మెగా డిఎస్సి ప్రకటన అధికార పార్టి విడుదల చేయడం దారుణమన్నారు. మెగా డిఎస్సీ పేరుతో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల స్టంట్ కు శ్రీకారం చుట్టారని ఎద్దేవా చేశారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి ఎప్పుడు పరీక్షలు పెట్టాలి ఎప్పుడు ఉద్యోగాలు ఇవ్వాలా అనే కనీస ఆలోచన లేకుండా ప్రజలను నిరుద్యోగ యువకులను దగా చేయడం కోసం డీఎస్సీ పేరుతో కొత్త రాజకీయ నాటకానికి జగన్మోహన్ రెడ్డి తెర తీశారని చెప్పారు. సమీపం లోని రాష్ట్రాల్లో గంజాయిని పట్టుకుంటే ఆంధ్రలో పని చేసే కొందరు పోలీసులు పట్టుబడ్డారని ఆరోపించారు. ఇంత దుర్మార్గం ఎక్కడ జరదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రం లోనే కాకుండా ప్రక్క రాష్ట్రంలో కూడా పరువు పోవుతుందని చెప్పారు. ఇంటర్మీడియట్ పరిక్షలు వాయిదా వేయడం సరైన విధానం కాదని, మీరు ఆడుకునేందుకు ఏ వ్యవస్థ దొరకలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ రోజు సాంకేతికంగా పురోగతి సాధించాం అంటే అందుకు కేవలం విద్యా వ్యవస్థే కారణమన్నారు. జగన్ విద్యా వ్యవస్థను ధ్వంసం చేశాడని ఆరోపించారు. ఎన్నికల స్వలాభం కోసం ఇంటర్మీడియట్ పరిక్షలు వాయిదా వేస్తారా అంటూ మండిపడ్డారు. చదువుకునే పిల్లలను వైసీపి సభలకు పంపేందుకా మిమ్మల్ని సీఎంగా ఎన్నుకున్నది అని ప్రశ్నించారు. . విద్యా వ్యవస్థ బాగు పడాలంటే, రాష్ట్రం బాగు పడాలంటే, పరిపాలన విలువ తెలిసిన, చదువు విలువు తెలిసిన, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన చంద్రబాబు నాయుడు ను సీఎం చేయాలని పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రభ తేజ పాల్గొన్నారు

# బీసీలందరూ తెలుగుదేశం పార్టీతోనే

## - తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలో జరిగిన జయహో బీసీ ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగు దేశం పార్టీని ఆదరించాలని ఈ మండలంలో మా కుటుంబమే అని వారికి భరోసా ఇచ్చారు అదేవిధంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పెట్టి వేయి కోట్లు సంపాదించి ఆ డబ్బుని ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాడని అన్నారు బీసీ వర్గాలకు అన్ని విషయాల్లో అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాట్లాడుతూ ఈరోజు బీసీ వర్గాలకు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నది జగన్మోహన్ అన్నారు పేదలను ధనికులను చేసే కార్యక్రమం ఒక పద్ధతి ప్రకారం రూపకల్పనతో ముందుకు వెళ్తున్నారు అన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి వారి గురవారెడ్డి మాట్లాడుతూ యొక్క అరాచక వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ వర్గాల మీద లక్ష్య సాధింపు ద్వారంని చేసి వేలాది మంది మీద అక్రమ కేసులు పెట్టి 75 మంది తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులను అంతమొందించింది వాస్తవం కాదా అదేనా బీసీ సాధికారత అని జగన్మోహన్ రెడ్డిని వారు ఎమ్మెల్యేలు నిలదీయడమైనది బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చే ఘనత చంద్రబాబు నాయుడుకి అన్నారు అదేవిధంగా సబ్ సబ్ ప్లాన్ నిధులను, బీసీ వర్గాల వారి కోసం సంక్షేమ అభివృద్ధికి 36 వేల కోట్లు ఖర్చు చేశారు ఈ వైసీపీ ప్రభుత్వం 75 వేల కోట్లను బీసీ నిధులను దారి మళ్లించిన ఘనత జగన్మోహన్రెడ్డిది ఇదా సాధించారు డా.జి.దశరథా చారి, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు మునిరాజా, కార్యనిర్వాహక కార్యదర్శులు రేణుకా దేవి, డా.యం.ఉమేష్ రావు, తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సదాశివం, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, మండల పార్టీ నాయకులు పున్నారావు మునయ్య కృష్ణవేణి రాచేటి సుబ్రహ్మణ్యం గుణ శివ సుబ్బరామిరెడ్డి సామా అంకయ్య సీతాపతి ఆచారి భక్తి మనోజ్ సుబ్రహ్మణ్యం గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కె.వి.ప్రతాప్, తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు కృష్ణ యాదవ్, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ జడ్పీటిసి ధనంజయులు నాయుడు, కామేష్ యాదవ్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, రెడ్డి, పేరం అంజలి నాయుడు శివశంకర్ రెడ్డి సూరి నాయుడు నాగరాజు నాయుడు కటారి నరసింహులు మునీంద్ర వెంకటయ్య రమణ శ్రీనివాస్ బాలాజీ గోల్డ్ మాన్ నాయుడు పాపిరెడ్డి ఈశ్వర్ రెడ్డి పెద్ద ఎత్తున వందలాది మంది బీసీలు పాల్గొన్నారు.



## రూరల్ సీఐగా తమీమ్ అహ్మద్



**తిరుపతి కార్పొరేషన్‌ఆ మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐగా తమీమ్ అహ్మద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంరెడ్డి బదిలీపై వెళ్లడంతో తిరుపతి ఏసీబీ సీఐగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐగా తమీమ్ అహ్మద్ నియమితులయ్యారు. ఈయన గతంలో కడప, మదనపల్లి, అనంతపురం, హిందూపురం, తిరుపతి ప్రాంతాలలో విధులు విధులు నిర్వహించారు.

## ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**చౌడేపల్లిచ, మేజర్‌న్యూస్:** మండలంలో గత రెండున్నర సంవత్సరాలుగా పని చేస్తున్నటువంటి తాహాశిల్దార్ యస్. మాధవరాజు నేడు ఎన్నికల నేపత్యంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలానికి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా స్థానిక తాహాశిల్దార్ కార్యాలయం మీటింగ్ హాలు నందు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి తాహాశిల్దార్ మాధవరాజు సతీసమేతంగా వచ్చారు.ఈ సందర్భముగా తాహాశిల్దార్ మాధవ రాజు మాట్లాడుతూ ఇక్కడ పనిచేసినన్ని రోజులు సిబ్బంది అందరూ సహాయ సహాకారాలు అందించారని,మనం ప్రభుత్వ ఉద్యోగులమని,మన కోసం ఎందరో వస్తుంటారని వాళ్ళను మొదట కూర్చోనబెట్టి వారి సమస్యలను క్షుణ్ణంగా వింటే సగం సమస్య పరిష్కారమౌతుందని,ఆ తర్వాత మన వంతుగా సహాయం చేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భముగా 10 కే.జి ల కేక్ కట్ చేశారు.మండలంలో గల రాజకీయ నాయకులు,సర్పంచులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని దుశ్శాలువ తో మాధవ రాజును సన్మానించారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి,జడ్పిటీసి నడింపల్లి దామోదర్ రాజు,వై.కా.పా మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు,చైర్ యం.పి.పి.నరసింహాయాదవ్, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, సచివాలయాల కన్వినర్, రుక్మిణమ్మ,స్థానిక సర్పంచ్ భరత్ వరుణ్,మాజీ యం.పి.పి రెడ్డిప్రకాష్, ఈ.ఓ పి.ఆర్.డి.కృష్ణవేణి, డిప్యూటీ తాహశిల్దార్ మాధవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ నాయక్, వి.ఆర్.ఓ లు,వి.ఆర్.ఏ లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో కేంద్ర సహాయక మంత్రి యల్ మురుగన్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, సినీ నటుడు శివారెడ్డిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆత్మీయుల మధ్య ఆత్మీయ వీడ్కోలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో తహాశీల్దారుగా 4 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించిన బాబు రాజేంద్రప్రసాద్ కి ఆత్మీయుల మధ్య ఆత్మీయ వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి ,మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ , వైసిపి మండలాధ్యక్షుడు జనార్ధన్, పలువురు ప్రభుత్వ, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో భూ సమస్యలను తన చిరునవ్వుతో పరిష్కరించగల గొప్ప వ్యక్తి బాబు రాజేంద్రప్రసాద్ ఎంతోమంది అధికారులు తాసిల్దారులకు వస్తూ వెళ్తూ ఉంటారు, కానీ ప్రజలలో తమకంటూ ప్రత్యేకత ఏర్పరచుకొని ఒక గొప్ప అధికారి తహశీల్దారు బాబు రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజనీకాంత్ మాట్లాడుతూ ఎన్నో సమస్య తన సమస్యలను పరిష్కరించడంలో చాకచక్యంగా సమస్యను పరిష్కరించి ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి బాబు రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనార్ధన్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం బాబు రాజేంద్రప్రసాద్ సేవలు ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి వెంటనే పరిష్కరించగల గొప్ప వ్యక్తి కొనియాడారు. ఈ కార్యాక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి డిటి కళ్యాణి, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మండల వైసీపీ అధ్యక్షుడు జనార్ధన్, వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ ,మండల కన్వీనర్ సాయి ,సింగల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి, బసవ పల్లి సర్పంచ్ సుధాకర్ నాయుడు, వైసిపి యూత్ ప్రెసిడెంట్ సింబు, వైసిపి కార్యకర్తలు కొత్తపల్లి సాయి ,వైసీపీ కార్యకర్తలు వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని గిద్దలూరు శాసన సభ్యులు రాంబాబు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ శివ శ్రీనివాస్‌లు వంటి ప్రముఖులు వేరువేరుగా శనివారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి ,ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, అర్చకులు, వెదపండితులు, రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన తరువాత వారికి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ ఎ.మోహన్ రెడ్డి చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్ రమేష్, లతోపాటు చిత్తూరు బి సి సంక్షేమ శాఖ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ తెలుగు యువత గ్రామస్థాయి సమావేశం

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ గ్రామస్థాయి సమావేశం కుప్పం మండల పరిధిలో తెలుగు యువత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,యువ నేత నారా లోకేష్ సూచన మేరకు కుప్పం మండలంలో పంచాయతీ యువత సమావేశం ఏర్పాటు చేశారు.శనివారం కుప్పం మండలంలో మొట్లచెను,అడవిబుదుగూరు, మల్లానూరు పంచాయతీ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పీ. ఎస్.మునిరత్నం,మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ కుమార్,తెలుగు యువత నాయకులు,చెక్కునత్తం మణి,సతీష్,సురేష్,బెంగుళూరు టీడీపీ ఫోరమ్ సభ్యులు,లెనిన్,గౌతమ్, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీపై అవగాహన..

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మునిసిపాలిటీ 9వ వార్డు మోడల్ కాలనీ సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షల వరకు ఉచిత వైద్యం చేసుకోవచ్చని వైస్ చైర్మన్ హఫీజ్ తెలియజేశారు. అలాగే అతని చేతులు మీదుగా ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎం నర్సులు, ఆషావర్కర్లు, ఇంజినీర్ అసిస్టెంట్, వాలంటీర్లు పాల్గొన్నారు.



## సంకరజాతి జెర్సీ దూడలతో

# అధిక ఆదాయం

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :**అధిక పాల దిగుబడినిచ్చే సంకరజాతి జెర్సీ ఆవుల నుంచి మంచి కోడెల దించడం వల్ల రైతులకు పాల దిగుబడి పెంచవచ్చని పి టి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ డైరెక్టర్ డాక్టర్ వాసు రైతులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎస్ ఎస్ ఆర్ పురం వద్ద పేయ దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి టి పి లక్ష్యాలను వివరించారు. జెర్సీ మరియు సాహివాల్ ఈ రెండిటి కలయిక వల్ల సంకరజాతి జెర్సీ ఆవులను ఉత్పత్తి చేస్తున్నారని 2019 నుంచి దాదాపు 3 వందల జాతి కోడెదూడాలను ప్రభుత్వానికి అందించినట్లు తెలిపారు. ఈ దూడలు దేశంలో నలుమూలాల ఉన్నాయన్నారు. ఎస్ ఎస్ ఆర్ పురం చెందిన నాగమణి దగ్గర నుండి కోడే దూడను పదివేల రూపాయలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మార్కెట్లో 500 విలువ కూడా చేయని కోడె దూడ ను ప్రభుత్వం పదివేలకు కొన్నట్టు ఆమె తెలియజేశారు. ఈ దూడ వల్ల దాదాపు కోటి రూపాయల దాకా ఆదాయం వచ్చింది అన్నారు. స్థానిక గోపాలమిత్ర గోవింద స్వామి నాయుడు పిటిపి కి చేసిన కృషిని కొనియాడారు. దాదాపు 150 దూడలను ప్రదర్శించి, వీటిని పరిశీలించి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పుత్తూరు డాక్టర్ గోవిందయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ వెదురుకుప్పం డాక్టర్ రూప సుందరి. ఎస్ఆర్ పురం పశువైద్యాధికారి నందిని. తయూరు పశువైద్యాధికారి శ్రీవిద్య. హేమ కుమార దినేష్ పాడి రైతులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం
4 ఫిబ్రవరి 2024

## ఇద్దరు గంజా స్మగ్లర్ల అరెస్టు

**- రెండు కేజీలు గంజాయి స్వాధీనం : సీఐ భీమలింగ**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుచా నూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ రూరల్ సిఐ భీమలింగ తెలిపారు. గంజాయి అరికట్టడంలో భాగంగా తిరుపతి రూరల్ మండల పరిధిలోని తిరుచానూరు గ్రామపంచాయతీ శివారులో సెబ్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన దాడుల్లో తిరుపతి శివజ్యోతి నగర్‌కి చెందిన చెరుకూరి రాజు, అంబేద్కర్ నగర్ కు చెందిన నవీన్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. గంజాయి సరఫరా చేసి తేజ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసామన్నారు. ఈ దాడులలో సబ్ స్టేషన్ హెడ్ కానిస్టేబుళ్లు రవి, చిరంజీవి, కానిస్టేబుళ్లు అశోక్, మహేష్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు అభినందనలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన రాష్ట్ర ఉ గుప ముఖ్యమంత్రి కే నారాయణ స్వామిని వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు రాధిక పురంధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గంగాధర్ నెల్లూరుకు మూడవసారి వైసీపీ అభ్యర్థిగా ప్రకటించిన తరుణంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గృహసారధుల మండల కన్వీనర్ బట్టే సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు వేగవంతం చేయండి

**: కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ తుది దశ పనులను వేగవంతం చేయాలని కార్పొరేషన్ కమిషనర్, స్మార్ట్ సిటీ ఎం.డి అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. తుడా మైదానం వద్ద నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పూర్తి అయితే క్రీడాకారులకు ఉపయోగపడేలా టెన్నిస్ కోర్టులు, స్నూకర్, షటిల్ కోర్ట్, ఇండోర్ క్రికెట్ పిచ్, క్యారమ్, జిమ్ ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే దాదాపు పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. త్వరలో మిగిలిన అన్ని పనులను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ ప్రతినిధి బాలాజీ డిఈ రాజు, కాంట్రాక్టర్ వున్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో చికిత్స పొందిన బాధితులకు 19.3 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. శనివారం ఎంపీ గురుమూర్తి నివాసంలో సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోట రాజేష్ లు కలసి సత్యవేడు నియోజకవర్గ పెద్ద ఏటిపక్కమ్ గ్రామానికి చెందిన కె.రవికి రూ 2.లక్షలు, కె.వి.బి.పురంకి చెందిన కె.సుబ్రహ్మణ్యంకి రూ 1.3 లక్షలు, కనమనంబేడుకు చెందిన వై.రామచంద్ర నాయుడుకి రూ.8. లక్షలు, వరదాయపాలెం గంగమిట్టకి చెందిన మంజుల రూ 1.1 లక్షలు, అల్లప్పగుంట చల్లా నాగయ్యకి రూ 2.3 లక్షలు, సూళ్లూరుపేట నియోజకవర్గం తడకు చెందిన బి.దొరబాబుకి రూ 2.7 లక్షలు, వెంకటగిరి నియోజకవర్గం వి.వినయ్‌కి రూ 1.3 లక్షలు, శ్రీకాళహస్తి నియోజకవర్గం పొంగూరుకి చెందిన జి.రామచంద్రా రెడ్డికి రూ 6 వేల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి గురుమూర్తి, నూకతోట రాజేష్ లు మాట్లాడుతూ దేశంలో కనివిని ఎరుగని రీతిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య సేవలు అందించి, అలాగే ఆరోగ్యశ్రీ వర్తింపజేసి వారికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం గొప్ప విషయమని తెలిపారు. దేశంలో ఎ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సంస్కరణలు తీసుకొచ్చి కార్పొరేటర్ స్థాయి విద్య వైద్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందించి ప్రజల మనలను చురగున్నారన్నారు. ప్రజా సంక్షేమ సారధిగా నిలిచిన జగనన్నను మరోసారి భారీ మెజారిటీతో ముఖ్యమంత్రి కానున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు జగన్

**- మోసపూరిత డీఎస్సీ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా తెలుగు యువత నిరసన**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల పేరిట చెలగాటం ఆడొద్దు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు చెప్పారు. ఇటీవల డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లడాన్ని నిరసిస్తూ శనివారం ఆర్డీవో కార్యాలయం ముందు తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగులను మభ్య పెట్టేందుకే జగన్ రెడ్డి తూతూ మంత్రంగా డీఎస్సీని విడుదల చేశారని ఎద్దేవ చేశారు. ప్రతి ఏటా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని జగన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. పది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న లేపద్యంలో కేవలం 6100 ఉపాధ్యాయ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. ఓట్ల కోసమే డీఎస్సీ నోటిఫికేషన్ ఒక డ్రామా అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో నిరుద్యోగులే జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం శాఖకు కేటాయించిన వ్యక్తికి విద్యాశాఖ మంత్రిగా కేటాయించడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. ఐదేళ్లుగా తాడేపల్లి పాలిష్లో నిద్రపోతున్న జగన్ రెడ్డి ఎన్నికల సమీపించడంతో డీఎస్సీ గుర్తుకొచ్చిందా అనిప్రశ్నించారు. మోసపూరిత డిఎస్సీ ఐదు సంవత్సరాల నుండి త్వరలో త్వరలో అంటూ డీఎస్సీ అభ్యర్థుల గొంతు కోసిన జగన్ సర్కార్ కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. రాష్ట్రంలో వందలాది మంది నిరుద్యోగుల చావుకు కారణం జగన్ రెడ్డి ప్రభుత్వమేనని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి అధికారంలోకి రావడానికి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటిస్తానని నమ్మబలికించి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చే ఐదేళ్ల అవుతున్న ఇంతవరకు ఒక్క పోస్ట్ భర్తీ చేయకపోవడం దారుణం అన్నారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల నోటిఫికేషన్ రాకపోవడంతో వయసు మీరడంతో చాలావరకు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వీటి అన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు భరోసా ఉండదని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మధు, తోట వాసు తెలుగు యువత తిరుపతి నగర అధ్యక్షులు కరణం సందీప్ టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేశ యాదవ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, శ్రీరామ్ బాబి గోపి దిలీప్ రాయల్ లోకేష్ రాయల్ జెడి ప్రసాద్ గాలి పవన్ తిరుమల యువత అధ్యక్షులు రాఘవ సంతోష్ నవీన్ లీల హరి తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం, తొట్టంబేడు మండలం రౌత్ సురమాల పంచాయతీలో ప్రతి గడపలో జగనన్న పథకాలు ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులుతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలు తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 2 నెలలులో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి తట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగరాజ, కె వెంకటయ్య, మాజీ సర్పంచ్ చంద్రయ్య, డీలర్ రమయ్యా, కె పాపయ్య, శంకర్, మునిరత్నం,పార్టీ కన్వీనర్ శంకరయ్య,రవీందర్ రెడ్డి, కన్వీనర్ భక్తవత్సలం, తంగేళ్ల పాలెం పిఎసిఎస్ చైర్మన్ మణి నాయుడు,రమణయ్య నాయుడు,కోవి చంద్రయ్య నాయుడు, ఢిల్లీ బాబు, భాస్కర్, గేరటారెడ్డి, శ్రీరాములు రెడ్డి, సునంద , సునీత, సుబ్రహ్మణ్యం నాయుడు, గురవారెడ్డి, గిరి రెడ్డి, మోహన్, రవేంద్ర నాయుడు, గుడ్లూరు వెంకటరమణ నాయుడు, షాబీర్, సురేష్ రెడ్డి,రఘునాథ రెడ్డి, రఘురామ్,ప్రకాష్ రెడ్డి,ప్రేమ్, గిరి, షరీఫ్, రమేష్ ,వినోద్,గురుమూర్తి, వేమలయ్య, చెంచురామి రెడ్డి, కొన్నలి రమేష్,గొట్టిపూడి మోహన్,కొగిలమణి,జగదేశ్వర్ రెడ్డి,సునీల్ రెడ్డి,సుబ్బారామయ్య,వినోద్, వెంగల్ రావు, రమణా రెడ్డి, దీపక్,మోహన్ ,నరసింహులు ,జగదీష్,గంధంఆనంద్, తీర్థరామన్,చోడవరం భాస్కర్ రెడ్డి, కొగిల మనోజ్, మనీ, నరసింహులు ,నెలవళ్ళ ప్రసాద్, గంధం శీను, రాజేంద్ర, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సుబ్బరాయుడు, వెంకీ, సుబ్బయ్య, అల్లయ్యా, రమణారెడ్డి, రంగయ్య, చంద్రబాబు, గోపి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, నరసింహా నాయుడు, వెంగళరావు, దీపక్ మరియు మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో జిల్లా విజేత రామకృష్ణాపురం



ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో జిల్లా విజేత రామకృష్ణాపురం టీం సభ్యులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరులో నిర్వహించిన జిల్లా క్రికెట్ పోటీలలో గంగాధరనెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం రామకృష్ణాపురం గ్రామ సచివాలయం క్రికెట్ టీం విజేతగా నిలిచింది. రామకృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి నరసింహారెడ్డి ప్రోత్సాహంతో గ్రామీణ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచామని టీం సభ్యులు తెలిపారు. విశాఖపట్నంలో త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో రామకృష్ణాపురం జుట్టు పెనుమూరు మండలం రామకృష్ణాపురం సత్తా చాటుతుందని టీం సభ్యులు చెప్పారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన టీం సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయా సాగర రెడ్డి, ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు దొరస్వామి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, పెనుమూరు వైస్ ఎంపీపీ కోదండన్, జ్యోతి, మాజీ సర్పంచ్‌లు పులిచర్ల ఈశ్వర్ రెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## రేణిగుంట మండల అధ్యక్షులుగా జీపాలెం తేజోవతి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండల అధ్యక్షులుగా నియమితులైన జీపాలెం తేజోవతి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి బిజెపి రాష్ట్ర కార్యదర్శులు శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు బి డి బాలాజీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజోవతి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా మీడియా సహకారంతో కృషి చేస్తానని, ప్రజలను చైతన్య వంతులను చేసి అనేక మందిని బిజెపి వైపు ఆకర్షితులను చేయడానికి పూర్తి సమయాన్ని వెచ్చించి పార్టీకి పూర్తిగా న్యాయం చేస్తానని తెలియజేశారు.